

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు తిరుపతి




























## అశ్వవాహనంపై కల్కి అలంకారంలో
# శ్రీ మలయప్ప స్వామి

**తిరుమల మేజర్ న్యూస్**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన బుధవారం రాత్రి అశ్వ వాహనంపై కల్కి అలంకా రంలో శ్రీ మలయప్పస్వామివారు భక్తులకు దర్శన మిచ్చారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమై మంగళవాయిద్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ స్వామివారి వాహనసేవ అంగరంగ వైభవంగా జరిగింది. 8 లో..



## వాహన బేరర్లకు రూ.లక్ష బ్రహ్మోత్సవ బహుమానం

**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ రాష్ట్ర సభ్యులు ఉమ్మడి చిత్తూరు చిత్తూరు జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి వాహనాలను మోసే వాహన బేరర్లకు లక్ష రూపాయలను బ్రహ్మోత్సవ బహుమానంగా అందజేశారు. డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ గత 13సంవత్సరాల నుండి ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల్లో వాహన బేరర్లకు లక్ష రూపాయలు బ్రహ్మోత్సవ బహు మానంగా ఇస్తున్నాం. స్వామివారి సేవలో ఎల్లప్పుడూ నిబద్ధతతో పాల్గొంటున్న వాహన బేరర్లకు ఈ బహుమానం ఇవ్వడం నాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.



## తిరుచానూరు మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్‌గా మౌనిక ప్రమాణ స్వీకారం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు మార్కెట్ యార్డు చైర్‌పర్సన్‌గా మౌనిక బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. దుర్గసముద్రం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత మునిశేఖర్ సతీమణి సి.మౌనికను ప్రభుత్వం ఈ పదవికి నియమించింది.వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నుంచి ఉత్తర్వులు అందిన వెంటనే, తిరుచానూరు మార్కెట్ యార్డు కార్యాలయంలో చైర్ పర్సన్‌తో పాటు కొత్తగా నియ మితులైన డైరెక్టర్లు కూడా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, రామచంద్రాపురం మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి రామచంద్రాపురం సింగల్ విండో చైర్మన్ జనార్దన్ చౌదరి ,వేమూరి మాధవ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు శ్రీధర్ నాయుడు పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు చైర్ పర్సన్ మౌనికను, డైరెక్టర్లను అభినందించారు.





## రాజరాజేశ్వరీదేవి అలంకారంలో చెంగాళ్ళమ్మ

### సారె సమర్పించిన పోలీస్ శాఖ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేటలో కాళంగి నది తీరాన కొలువు తీరి, భక్తుల పాలిట కొంగు బంగారమై కోరిన మొక్కులు తీరుస్తూ ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాల భక్తుల నుండి పూజలు అందుకొంటున్న చెంగాళ్ళమ్మ పరమేశ్వరీ ఆలయంలో నిర్వహిస్తున్న దసరా మహోత్సవాలలో బాగంగా బుదవారం చెంగాళ్ళమ్మకు రాజరాజేశ్వరీ దేవి అలంకారం చేసి భక్తులకు దర్శించుకునే భాగ్యం కల్పించారు. ఈ ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు అమ్మవారికి నిర్వహించే సారెను సమర్పించే కార్యక్రమంలో బాగంగా సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ నుండి సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీక్రిష్ణ పర్యవేక్షణలో అమ్మవారికి సమర్పించే సారెకు పూజలు చేసి సారెను మంగళవాయిద్యాలు, తప్పిట్లు, బాణాసంచాలు కాలుస్తూ అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించడం జరిగింది. ఆలయ సహాయక కమీషనర్ ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఊరే గింపులో పోలీస్ శాఖ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఉత్సవాలలో భాగంగా రాజరాజేశ్వరి దేవి అలంకారంలో కొలువైన అమ్మణ్ణికి వేద పండితులలు అలంకార పూజలు జరిపించి హారతులిచ్చారు. అనంతరం అలంకార ఉభయ దాతలు మద్దు లూరు మురళి క్రిష్ణంరాజు దంప తులు వెల్లూరు వారి చేత కుంకుమ పూజలు చేయించారు.






## వైభవోపేతం.. కల్యాణ వెంకన్న రథోత్సవం

### కల్కి అవతారంలో అశ్వవాహనంపై విహారం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఎనిమిదవ రోజైన బుధవారం ఉదయం రథోత్సవం వైభవోపేతంగా సాగింది. ఆలయం వద్దనున్న అలంకార మండపం వద్ద శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను రథంపై కొలువుదీర్చారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరణ చేసి రథోత్సవాన్ని నిర్వహించారు. బ్రహ్మరథంపై కొలువుదీరిన బ్రహ్మాండ నాయకున్ని దర్శించేందుకు భక్తులు తరలివచ్చారు. వేద పాఠశాలల పిల్లలు, భక్తులు రథాన్ని ముందుకు లాగి గ్రామంలో స్వామి, అమ్మవార్లను ఊరేగించారు. భక్తుల గోవింద నామస్మరణలతో శ్రీవారి బ్రహ్మరథం ముందుకు కదిలింది. గ్రామ పురవీధుల్లో రథంపై విహరిస్తున్న స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు ఉప్పు, మిరియాలు రథంపై చల్లి కర్పూర హారతులతో తమ భక్తిని చాటుకున్నారు. రథోత్సవంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు స్వామి వారు ఆశీనులైన బ్రహ్మరథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవంలో ముందుగా నడచి వెళుతున్న వేద పండితుల మంత్రాలు అందరినీ అలరించాయి. రథోత్సవం ముగిసిన తరువాత ఆలయంలోని కల్యాణ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసునికి స్నపన తిరుమంజన సేవ శాస్త్రోక్తంగా సాగింది.

**అశ్వవాహనంపై కల్కి అవతారం...** బ్రహ్మోత్సవాల్లో బుధవారం రాత్రి అశ్వవాహనంపై కల్యాణ వేంకటేశ్వరస్వామి కల్కి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అశ్వవాహనంపై ఊరేగుతున్న స్వామిని దర్శించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కల్కి అవతారంలో భక్తులను పాప విముక్తులను చేసి మోక్షం కలిగించేలా స్వామి వారు వదర హస్తంతో దీవెనలు అందించారు. కల్కి అవతారంలో అశ్వంపై విహరిస్తున్న స్వామికి భక్తులు కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. అంతకు ముందు స్వామి, అమ్మవార్ల ఊంజల సేవ భక్తులకు కనువిందు కలిగించింది. అశ్వవాహన సేవలు చెవిరెడ్డి కుటుంబీకులతో పాటు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

**అలరించిన కోలాటాలు, భజన బృందాలు...** కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి రథోత్సవంతో పాటు అశ్వవాహన సేవల్లో కళాకారులు, భజన బృందాలు భక్తులను ఎంతో అలరించాయి. వాహన సేవల్లో వృషభాలు ముందు నడుస్తుండగా కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.





## ఆరిమాని గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పణ

**ఎస్ఆర్.పురం మేజర్‌న్యూస్:** మండలంలోని వి.వి.పురం గ్రామ పంచాయతీలో వెలసిన ఆరిమాని గంగమ్మ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర చీఫ్‌విప్ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి యం థామస్ అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా బుధవారం పట్టువస్త్రాలను సమర్పించారు. శాస్త్రోహంగా పూజారులు స్థానిక ఎమ్మెల్యేని ఆహ్వానించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలతో అలంకరించి అభిషేకాలు నిర్వహించి, బాల గణపతి హెూమం, కుంకుమార్చన నిర్వహించారు. భక్తులకు ఎనిమిదవ రోజు లలితాదేవి అలంకరణ దర్శనభాగ్యం కల్పించి ప్రసా దాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంధం జయశంకర్‌నాయుడు, ఆలయఈఓ వెంకట రాయల్, సిద్దయ్యశెట్టి, జలంధర్‌నాయుడు హిమాచలపతి రెడ్డి వెంకటరమణ, మునిరెడ్డి, హేమాద్రి యాదవ్, పైనేని ధనజయ. పైనేని మురళి బాలాజీ నాయుడు, శ్రీధర్, యాదవ్‌కుమార్ నాగరాజు కేయం.రవి దేవస్థానం సిబ్బంది, తయ్యూరు పాయుకట్టు గ్రామస్తులు పాల్గొన్నారు.





## మహిషాసుర మర్దినిగా అమ్మలగన్న అమ్మ బోయకొండ గంగమ్మ

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** అమ్మలగన్న అమ్మ బోయకొండ గంగమ్మ మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా బ్రహ్మోత్సవాలలో భాగంగా అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించారు. ఉదయాన్నే వేదపండితులు అర్చకల ఆధ్వర్యంలో విషెస్ అభిషేకం అలంకరణ నిర్వహించారు. తిరుపతి వేణుగోపాల్ రెడ్డి సుగుణ, పుంగనూరు వెంకటరమణ, గంగిరెడ్డి, శాంతమ్మ, రెడ్డప్ప, శంకరమ్మ, ముఖేష్, శిల్ప, మాదంవారిపల్లికి చెందిన వెంకట నారాయణ రత్నములు అలంకరణకు ఉభయదారులుగా వ్యవహరించారు. యాగశాలలో జరిగిన వివిధ ఉపమాలలో ఉభయదారుల ఆధ్వర్యంలో చేయించి ఈఓ ఉపకమిషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో పూర్ణాహుతి గావించారు. అనంతరం ఉభయ దారులకు అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. ఆలయ అర్చక అధికారి సిబ్బంది సేవలు అందించారు.



## రక్తదానంతో చేసి ప్రాణాలు కాపాడండి : విసి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఆపదలో ఉన్న వారికి స్వచ్ఛందంగా రక్తదానం చేసి వారి ప్రాణాలు కాపాడి మెరుగైన సమాజం కోసం ప్రజా ఆరోగ్యం కోసం పాటుపడాలని విసి ప్రొ.జీఎస్ఆర్. కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆరోగ్య కేంద్రం, జాతీయ సేవా పథకం, స్విమ్స్ సహకారంతో రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వర్సిటీలో బుధవారం ఏర్పాటుచేసిన రక్తదానం శిబిరాన్ని వైస్-ఛాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ కె.వి.నారాయణరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. విసి మాట్లాడుతూ రక్తదాన శిబిరం ప్రధాన లక్ష్యమని స్వార్థ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేందుకున్నారు. స్విమ్స్ అసిస్టెంట్ ప్రొ.డా.డిల్లీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ఒక గొప్ప కార్యమని, వివిధ వైద్య విధానాలకు రక్త మార్పిడి చాలా అవసరమన్నారు. కె.వి.నారాయణరావు రక్తదానం ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వారికి పండ్లు, ప్రోత్సాహక సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారి డాక్టర్ బి.బాలదత్తాత్రేయ, డాక్టర్లు బి.జయశ్రీ, డా.సి.చిరంజీవి, ప్రొ.ఆర్.చంద్రశేఖర్, డా.సంతోష్ మార్ఖి, డా.లక్ష్మీనారాయణ, డా.నాగలక్ష్మి, వి.సేతురామ్, ఇందిరమ్మ, ఖేమ్ రాజ్ మీనా, పి.విక్టర్ కుమార్, బి.సాయి చంద్, ఇ.ప్రశాంతి పాల్గొన్నారు

## దుర్గాదేవిగా అవతరించిన నాంచారమ్మ



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లిలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణం లోని నాంచారమ్మ దుర్గాదేవిగా అవతరించారు. దసరా ఉత్సవాలలో భాగంగా ఆలయంలో పలు కార్యక్రమాలు జరిగాయి. ఉదయాన్నే ప్రధానార్చకుడు వశిష్టాచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకము, దుర్గాదేవి అలంకరణ నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉభయ దారులు పిల్లారి ఏజెన్సీస్ అధినేత పిల్లారి జీవన్ ప్రకాష్ ఆధ్వర్యంలో భక్తులకు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.



**మహిషాసుర మర్ధిని గా వైష్ణవి దేవి:** మండలంలోని పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంబు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో దసరా నవరాత్రుల లలో పదవ రోజున 'మహిషశురా మర్ధిని' అలంకారం లో వైష్ణవి దేవి దర్శనం ఇచ్చింది. బుధవారం ఉభయ దారులుగా చింతమాకులపల్లి కు చెందిన వెంకట్ రమణ రమాదేవి, మేలింగ్ దొడ్డికి చెందిన శ్రీరాముల రెడ్డి కాంతమ్మ, తిరువని పల్లికి చెందిన మునిరాజా ప్రమీల ,బెంగళూరుకు చెందిన శ్రీనివాస్ రెడ్డి రమాదేవి ,బెంగళూరుకు చెందిన రమేష్, లక్ష్మి, బెంగళూరుకు చిన్నా రెడ్డప్ప రెడ్డి రతీదేవి , ఆలయ ధర్మకర్త వినోద్ రెడ్డి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## శంకర్రాయలపేటలో జీఎస్టీ తగ్గింపుపై అవగాహన



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రైతులకు ఉపయోగపడే అన్ని రకాల వస్తువులపైన జిఎస్టి తగ్గించారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందరికీ మేలు చేకూర్చే విధంగా జీఎస్టీ తగ్గింపు కార్యక్రమం ప్రజా సంక్షేమం కోసమే అని పలువురు వక్తలు పేర్కొన్నారు.సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ లో భాగంగా వ్యవసాయ, అనుబంధ శాఖలలో కలిగే మిగులు గురించి మండల స్థాయి అవగాహన కార్యక్రమం శంకర్రాయలపేట గ్రామంలో బుధవారం సర్పంచ్ హరి అధ్యక్షతన నిర్వహించారు. ట్రాక్టర్, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు, వ్యవసాయ పనిముట్లు, పాలకాన్స్, బయోపిస్టిసైడ్లు పై గతం లో 12శాతం ఉన్న జీఎస్టీ ఇప్పుడు 5 శాతానికి తగ్గించడం ద్వారా రైతులకు 7 శాతం ఆదా అవుతుందని రైతులకు వివరించారు. జీఎస్టీ తగ్గింపు గురించి అధికారులు సమాచారాన్ని అందించి ప్రజలకు అవగాహన కల్పించాలని, తగ్గించిన జిఎస్టి ప్రకారమే దుకాణదారులు వ్యాపారాలను నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన వ్యవసాయ పరికరాల ప్రదర్శనను రైతులు మహిళ సభ్యులు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ గారు, వెటర్నరీ డాక్టర్ సరిత, వ్యవసాయ అధికారి హేమ లత, హౌసింగ్ ఏఈ శ్రీరామ్ , ఉపాధి హామీ ఎపిఓ మురుగేషన్, పంచాయతీ కార్యదర్శి హరి త, శంకర్ రాయలపేట రైతు సేవ కేంద్రం సిబ్బంది, కార్యక్రమానికి పి ఎస్ ఎస్ అధ్యక్షులు శ్రీరాములు, నాయకులు సుధాకర్ రెడ్డి, మురహరి రెడ్డి, ఆనంద, రైతులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను సన్మానించిన మాజీ ఎంపీ నెలవల



**నాయుడుపేట, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్. వెంకటేశ్వర్‌ను మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఘనంగా సన్మానించారు.బుధవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నెలవల సుబ్రహ్మణ్యం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్. వెంకటేశ్వర్ టూరిజం శాఖ ఉత్తమ అవార్డును అందుకున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో నెలవల సుబ్రహ్మణ్యం కలెక్టర్ కు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.వారి వెంట పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య, చిల్లకూరు సహకార సంఘం డైరెక్టర్ కె. గోపాల్,తెలుగుదేశం పార్టీ నాయకులు పసల గంగా ప్రసాద్, పోట్లపూడి రాజేష్,పలువురు నాయకులు ఉన్నారు.

## అధికార మదంతో విర్రవీగుతున్న డిప్యూటీ మేయర్

**-తనపై చేసిన ఆరోపణలు నిరూపితమైతే రాజకీయ సన్యాసం చేస్తా**

**-18వ వార్డు ఇంచార్జ్ శేఖర్ రెడ్డి**




**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్ :** తిరుపతి నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ తాము అధికారంలో ఉన్నామన్న అధికారం మదంతో విర్రవీగుతున్నాడని వైసీపీ నేత,18వ డివిజన్ ఇంచార్జ్ శేఖర్ రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గతంలో కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్ గా ఏ విధంగా గెలిచాడో, కరుణాకర్ రెడ్డితో ఏ విధంగా మంతనాలు జరిపాడో తనకు తెలుసు అన్నారు. వైసిపి బీఫారం పై గెలిచిన కార్పొరేటర్ లను కిడ్నాప్ చేసి బెదిరించి టిడిపి వైపు లాక్కుని డిప్యూటీ మేయర్ గా గెలిచిన విషయం దేశం మొత్తం చూసిందని చీత్కరించారు.సినిమా థియేటర్లో 20000 జీతంతో బతికానని చెప్పుకుంటున్న ఆర్సి మునికృష్ణ ఈరోజు ఈ స్థాయికి ఎలా వచ్చాడో సమాజానికి చెప్పాలన్నారు.ఎంఆర్. పల్లి మారుతి నగర్ లోని స్మశాన వాటికను కబ్జా చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ఆర్ సి మునికృష్ణ తనపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు.తాను డిప్యూటీ మేయర్ అనే అహంకారంతో ఏం చేసినా చెల్లుబాటు అవుతుంది అనుకుంటే పొరబాటనీ, కబ్జాలకు పాల్పడితే చట్టం ముందుకు తప్పదని హెచ్చరించారు.స్మశాన స్థలం కబ్జాకు గురవుతుంటే స్థానిక ప్రజలు ఆందోళన చెందుతుంటే, దానిపై మాట్లాడకుండా తాను భూకబ్జా చేశానని తన తోటలోని మామిడికాయలు వైసిపి నేతలకు పంచానని నేను అనని మాటలను వక్రీకరిస్తూ తనపై తప్పుడు ఆరోపణ చేయడం దుర్మార్గమన్నారు.స్మశానం కబ్జా విషయంపై కోటమిన్ నేతలే ఆర్సిపైన చెప్పారని,అంతేకాకుండా ఎంఆర్.పల్లి పరిరక్షణ కమిటీ నేతలు కూడా ఆర్సీ ముని కృష్ణ కబ్జాలకు పాల్పడినట్లు తమతో చెప్పడం జరిగింది అన్నారు.డిప్యూటీ మేయర్ ఎన్నికపై ఢిల్లీ కేంద్రంగా మహిళా కమిషన్ ఎస్సీ ఎస్టీ కమిషన్ మానవ హక్కుల కమిషన్ విచారణ చేస్తుందని, పదవి నుంచి దిగిపోయాక కూడా ఆర్సీఎంని కృష్ణకు జైలు శిక్ష తప్పదని స్పష్టం చేశారు.

## షుగర్ బోర్డు శంకుస్థాపన పోస్టర్ల ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ యుజిసి మార్గదర్శకాలు, హెల్త్ సెంటర్, సలహా మేరకు జాతీయ సంస్కృత వర్సిటీలో తయారు చేసిన ఆయిల్ అండ్ షుగర్ బోర్డులకు సంబంధించిన పోస్టర్లను బుధవారం విసి ప్రొఫెసర్ జిఎస్సార్ కృష్ణమూర్తి ఆవిష్కరించారు. విద్యాసంస్థల్లో ఆరోగ్యకరమైన అలవాట్లు ప్రోత్సహించడానికి పోషక ఆహారాలు అందించేందుకు చక్కెర పానీయాలు అధిక కొవ్వు స్నాక్స్‌ను పరిమితం చేసి శారీరక శ్రమను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. త ద్వారా విశ్వవిద్యాలయంలోని హాస్టల్ భవనాలు, క్యాంటీన్లు, లైబ్రరీ తరగతి గదుల సముదాయాలలో విద్యార్థులకు అధ్యాపకులకు సిబ్బందికి ఈ సందేశం తెలిసేలా విస్తృతంగా వ్యాప్తి చేసేందుకు పోస్టర్లో ఆవిష్కరించామని తెలియజేశారు. ఇందులో రిజిస్టర్ కె.వి నారాయణరావు, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్ధిని అలంకరణలో రాజరాజేశ్వరి దేవి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం డిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరీ దేవి తొమ్మిదవ రోజు మహిషాసుర మర్దిని దేవిఅలంకరణలో భక్తుల కు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అమ్మ వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్య వేక్షించారు. ఇదే రీతిలో జిటికండిగ గ్రామ సమీపంలో వెలసి ఉన్నశ్రీ మూలస్థానమ్మ దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పదవ రోజు మహిషాసుర మర్దిని దేవిఅవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

## 34వ డివిజన్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**తిరుపతి, మేజర్‌న్యూస్:** నగరంలోని 34వ డివిజన్ భవాని నగర్, పరిసర ప్రాంతాలలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, టిడిపి తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి మునిశేఖర్ రాయల్ లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా 60 సంవత్సరాలు పైబడిన వారందరికీ పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి రాష్ట ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి చిరస్థాయిగా నిలచిపోయారన్నారు. 34వ డివిజన్ లోని ఇంటింటికి వెళ్లి అర్హులైన వితంతువులు వృద్ధులు వికలాంగులకు పెన్షన్లను సింగంశెట్టి సుబ్బరామయ్య, మునిశేఖర్ రాయల్ లు అందజేశారు. ఈ పెన్షన్ల పంపిణీలో వార్డు యూనిట్ ఇంచార్జ్ సురేష్ కుమార్ అధ్యక్షులు భూపతి కార్యదర్శి ప్రకాష్, కొండమ్మ, బూత్ కన్వీనర్లు గణేష్, యుగంధర్, యశ్వంత్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాస్‌తోనే వృద్ధులకు ఆర్థిక భరోసా

**- కెనరా బ్యాంకు డీజీఎం యు రామ్మోహన్**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాస్ తోనే వృద్ధులకు ఆర్థిక భరోసా లభిస్తుందని కెనరా బ్యాంక్ డీజీఎం యు రామ్మోహన్ అన్నారు. రాష్ట్రీయ సేవా సమితి ప్రధాన కార్యాలయంలో బుధవారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంకు డీజీఎంయు రామ్మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని గత పది సంవత్సరాలుగా రాస్ సంస్థ బ్యాంకులు ద్వారా వృద్ధుల పొదుపు సంఘాలకు కొన్ని కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసి ఆర్థిక, ఆరోగ్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. వయోవృద్ధులు కోపం ఆవేశంకు దూరంగా ఉండాలని పిల్లలు కుటుంబంతో సంతోషకరమైన జీవితం గడపాలని కోరారు. మహిళా వికాస్ అధ్యక్షురాలు సమత మాట్లాడుతూ వయోవృద్ధులకు రాస్ చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. వృద్ధాప్యంలో వచ్చే ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండాలని సూచించారు. రాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి నాగరాజు మాట్లాడుతూ 12 వృద్ధాశ్రయాలను నిర్వహిస్తున్నామని, వృద్ధులకు సంఘాల్లో ఏర్పాటు చేసి చిన్న మొత్తాలను రుణాలు అందించి చిరు వ్యాపారాలు చేసుకునేందుకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అనంతరం సంఘాలలో మరణించిన వృద్ధుల కుటుంబ సభ్యులకు ఐదు వేలు చొప్పున అందజేశారు. అలాగే చేతి కర్రలను దుప్పట్లు వీల్ చైర్లు చెవిటి మిషన్లు పంపిణీ చేశారు. తర్వాత బాలాజీ వృద్ధుల సొసైటీ ద్వారా 18 లక్షల రుణాలు, వారి కుటుంబం అవసరాలు నిమిత్తం 5 లక్షల విలువైన నిత్యవసర వస్తువులు 200 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ అధికారులు శరవణ, ఉమాపతి, రాస్ సిబ్బంది బాలాజీ రెడ్డి, షడ్రిక్, కరుణాకర్, కుమార్, నాగరత్నమ్మ, రాజేశ్వరి, శాంతమ్మ పాల్గొన్నారు.

## ఎంసీఏ ఫలితాలలో గేట్ విద్యార్థులు ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్వియూ విడుదల చేసిన ఎంసీఏ మూడవ సెమిస్టర్ ఫలితాలలో గేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ సైన్స్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు ప్రతిభను చాటారని కళాశాల చైర్మన్ డా.తమ్మమనేని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఫలితాల్లో బీ.హిమబందు 8.42, బీ.రీనా- 8.42, సి. మోనికా ప్రియా, సి.పూనేశ్వరి 8.20, ఎల్. చైతన్య 8.19 గ్రేడ్ పాయింట్స్‌తో టాపర్లుగా నిలిచారన్నారు. విద్యార్థుల కృషి, పట్టుదల, అధ్యాపకుల మార్గనిర్దేశన ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డా.తమ్మమనేని వెంకటేశ్వర్లు, కళాశాల చైర్పర్సన్ పలదుగు విజయ, ప్రిన్సిపాల్ ప్రణీత్ కుమార్ అభినందించారు.

# వైభవంగా శ్రీవారి రథోత్సవం

## భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు

## గోవిందనామస్మరణతో మారుమోగిన మాడవీధులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవింద నామస్మరణతో ఆలయ మాడ వీధులు మారుమోగాయి. అనాదికాలం నుండి రాజులకు రథ సంచారం ప్రసిద్ధం. యుద్ధాలలో కూడా విరివిగా రథసంచారం జరిగినట్లు భారతాది గ్రంథాలు వివరిస్తున్నాయి. శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తాడు. ఇక ప్రసిద్ధ దేవాలయాలలో ఉత్సవవేళలో దేవుని ఉత్సవమూర్తిని రథంపై ఉంచి ఊరేగించే ఆచారం, ఆగమశాస్త్రసిద్ధమై బహుళ ప్రచారంలో ఉంది. తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా ప్రసిద్ధమైంది. రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే అన్న ఆర్షవాక్కులు రథోత్సవం మోక్ష ప్రదాయకమని వివరిస్తున్నాయి. తిరుమాడ వీధులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగినజాగ్రత్తలు తీసుకున్నారు. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, అధికారులందరూ రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవానికి విశిష్టమైన ఆధ్యాత్మికార్థం ఉంది. కఠోపనిషత్తులో ఆత్మకు, శరీరానికీ ఉండే సంబంధాన్ని రథరూపకల్పనతో వివరించారు. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధిసారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూలశరీరం వేరనీ, సూక్ష్మ శరీరం వేరనీ, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.























































# ఏపీ కనీస వేతనాల సలహామండలి సభ్యులుగా జయరామిరెడ్డి

## పార్టీలో క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన నేతగా గుర్తింపు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులుగా ఉన్న తెరణి జయరామి రెడ్డిని ఏపీ కనీస వేతనాల సలహా మండలి సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. జయరామిరెడ్డి కెవిబి పురం మండలం, అరే గ్రామానికి చెందినవారు. ఈయన తెలుగుదేశం పార్టీలో గత రెండు దశాబ్దాలకుపైగా కొన సాగుతున్నారు. 2021లో జయరామిరెడ్డి టిఎన్‌టియుసి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులుగా నియమితులైయారు. అప్పటినుంచి పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో కార్మికుల సంక్షేమంతో పాటు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎనలేని సేవలు అందించారు. యువ నేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టిన సమయంలో జయరామిరెడ్డి రాష్ట్రవ్యాప్తంగా నారా లోకేష్ వెంబడి పర్యటించి ఆయన దృష్టిలో పడ్డారు. అంతేకాకుండా 2024 సార్వత్రికఎన్నికలలో పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కీలకంగా పనిచేశారు. ఆయన పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం ఏపీ కనీస వేతనాల సలహా



మండలి సభ్యులుగా నియమించింది. జయరాం రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు గుట్టుముక్కల రఘురామరాజు, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్, పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్‌రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, పాశ్యంసునీల్‌కుమార్, నెలవల విజయ్‌శ్రీ, పులివర్తినాని, సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి శంకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలచి పోయారన్నారు. మహిళలకు స్త్రీ శక్తి పేరిట ఆర్టీసీ బస్సుల లో ఉచితంగా ప్రయాణం కల్పించడం మహిళలలో మంచి స్పందన ప్రభుత్వం పట్ల లభించిందని జయరాం రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, కార్పొరేట్ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కూటమి ప్రభుత్వ ఆదేశానుసారం కనీస వేతనాలు అమలయ్యేలా చూడటంతో పాటు వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. ఏపీ కనీస వేతనాల సలహా మండలి సభ్యులుగా నియమితులైన జయరామిరెడ్డిని పలువురు తెలుగుదేశం ప్రజా ప్రతినిధులు నాయకులు, టిఎన్‌టియుసి నేతలు కలసి అభినందనలు తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** నగరం లోని స్థానిక 37వ డివిజన్‌లో వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను బుధవారం భారతీయ జనతా పార్టీ 37వ డివిజన్ ఇంచార్జ్, చిత్తూరు సెంట్రల్ మండల అధ్యక్షుడు షణ్ముగం ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లో వచ్చిన నాటి నుంచి ప్రతి నెల 1 వ తేదినే లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తోందని, ఒకటవ తేది ప్రభుత్వ సెలవు రోజు, లేక ఆదివారం వస్తే ముందు రోజే లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తారన్నారు.

## మహిషాసుర మర్ధిని అవతారంలో నైనేరమ్మ



**కార్వేటినగరం మేజర్ న్యూస్ :** కార్వేటినగరం మండలం డిఎం పురం పంచాయతీ పాత దేరాకండిగ సమీపంలో వెలసిన శ్రీశ్రీశ్రీ నైనే రమ్మ దేవస్థానం నందు మహిషాసుర మర్ధని అలంకారంతో అమ్మవారు కొలువుతీరారు ఈ కార్యక్రమం ఉబయదారులుగా ఉపాధ్యాయ బృందంచే అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని పూజించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆనందుడు కార్యనిర్వాహకుడు ప్రకాష్ కేవాసు భాస్కర్ బొబ్బిలి ఢిల్లీ బాబు సుభాషిని గోపికృష్ణ భారతి జబ్బల బాలకృష్ణ దంపతులు వెంకటేష్ చంద్రమ్మ దంపతులు గౌరీ రవీంద్ర మరియు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## చండిక దేవి అలంకారంలో చౌడేశ్వరి దేవి



**పుంగనూరు మేజర్‌న్యూస్:** సప్త మాతృక సమేత శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయంలో విజయదశమి ఉత్సవాలలో భాగంగా నవమి పర్వదినానశ్రీ చండిక దేవిని. ఉదయం ఆలయంలో వేద పండితులు వేద పారాయణ, వేదిక అర్చన నిర్వహించారు. అమ్మవారికి సుగంధ తీర్థాలు సుగంధ ద్రవ్యాలు ఫల పుష్ప అభిషేకాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం వేద ఘోషల మధ్య శ్రీ చండీ హెూమాన్ని రుత్వికులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ సప్తశతి ఆద్యమ దేవత హెూమాలను చేపట్టారు. ఆలయ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ ఎన్ వేణుగోపాల్ రెడ్డి ఉషశ్రీ దంపతులు హెూమ దేవతలకు ద్రవ్య ఆహుతి, మాంగల్య ఆహుతి, పట్టు వస్త్రాలు, విశేష నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం బాలికలకు కన్య పూజ, ముత్తయిదువులకు సుమంగళి పూజ, బ్రహ్మచారులైన యువకులకు బ్రహ్మచారి పూజ, దేవదేవీ సమాన దంపతులకు దంపతు పూజ అత్యంత శ్రద్ధ భక్తులతో నిర్వహించారు. అనంతరం శ్రీ చండీ కలశ ప్రదక్షిణం, పూర్ణాహుతి మహా మంగళ హారతి చేపట్టారు. పూజలలో పాల్గొన్న భక్తులకు ఎన్వీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈకార్యక్రమాలలో చౌడేశ్వరి దేవి ట్రస్ట్ సభ్యులు చదల్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంప్రదాయ వైద్యం పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సంప్రదాయ వైద్యం పట్ల ప్రజలు ఆసక్తిని పెంచుకోవాలని సంపూర్ణ వన సంజీవిని ఆయుర్వేద వైద్య నిపుణులు, పంచకర్మ తెరపిస్ట్ నల్లపరెడ్డి సంపూర్ణ తెలిపారు. సాంప్రదాయ వైద్యం పట్ల ప్రజలు తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని ఆమె తెలిపారు. అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని విజయదశమి రోజున వెదురుకుప్పం మండలం ఇరగలమ్మ గుడికి వెళ్లే మార్గంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లుఆమె తెలిపారు. తలనొప్పి, పార్స నొప్పి, కీళ్ల నొప్పులకు పంచకర్మ చికిత్సలు నిర్వహించనున్నట్లు సంపూర్ణ తెలిపారు. పుత్తూరు శల్య వైద్యులు చంద్రశేఖర్ రాజు, ఉచిత వైద్య శిబిరానికి హాజరుకానున్నట్లు ఆమె పేర్కొన్నారు. మండలంలోని ప్రజలు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆర్‌కెవిబి పేట గ్రామాన్ని సందర్శించిన జడ్పీ సీఈఓ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆర్ కే వి బి పేట గ్రామాన్ని జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు జెడ్పీ సీఈవో రవి ప్రకాష్ నాయుడు గ్రామాన్ని సందర్శించారు కార్వేటి నగరంలో ఉన్న పశు వైద్యశాలను మరమ్మతులు, ఆర్కెవి బీ పేట గ్రామం ముందర ఉన్న బ్రిడ్జి పునర్నిర్మాణం ఎత్తు పెంచడానికి గ్రామస్తులు వివరించగా ఆ రెండు పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం మండల అధ్యక్షుడు చెంగల్ రాయ్ యాదవ్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ నగలపాటి నాగేశ్వర రాజు గ్రామ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి హేమంత్ రెడ్డి చంద్ర మౌళిరెడ్డి రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

## మిధున రెడ్డిని పరామర్శించిన నాయకులు

**గుడిపాల మేజర్‌న్యూస్:** అక్రమ మద్యం కేసులో అరెస్టై బెయిల్ పై విడుదలైన వైసీపీ ఎంపీ మిధున్ రెడ్డిని చిత్తూరు వైసిపి ఇన్చార్జి విజయానంద రెడ్డి,గుడిపాల ఎంపీపీ ప్రసాద్ రెడ్డి,



వసంతాపురం సర్పంచ్ రజనీకాంత్, పానాటూర్ సర్పంచ్మధుసూదన్ రాయల్, తిరుపతిలో మిధున రెడ్డి నివాసంలో కలిశారు. దుస్సాలతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో గుడిపాల మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నౌకల నిర్మాణ కేంద్ర భూములు పరిశీలన

**వాకాడు, మేజర్ న్యూస్:** మండలంలోని తూపిలి పాలెం గ్రామంలోని బుధవారం గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఆధ్వర్యంలో ఢిల్లీ నుండి నవీన్ బృందం నౌక కేంద్ర భూములను పరిశీలించారు. తుపిలిపాలెం స్వర్ణముఖి సముద్ర తీరాన ఉన్న భూములతో పాటు , ఆ పరిసర ప్రాంతాలలో సర్వే మ్యాప్ ద్వారా నౌక కేంద్ర బిల్డింగ్ స్థల పరిశీలన భూములపై సంబంధించిన సర్వేయర్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకుని, మ్యాప్ లోని సర్వేను క్షుణ్ణంగా పరిశీలించారు, ఈ ప్రాంతంలో ఉండవలసినటువంటి సదుపాయాలు గూడూరు సబ్ కలెక్టర్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు, పూర్తిస్థాయిలో సంబంధించిన నౌక కేంద్ర నివేదికను సెంట్రల్ ఇండస్ట్రియల్ సిబ్బంది పరిశీలిస్తామన్నారు. ఢిల్లీ బృందావెంట గూడూరు సబ్



కలెక్టర్ రాఘవేంద్ర మీనా, వాకాడు తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, డిప్యూటీ తాసిల్దార్ రఫీ, మండల సర్వేయర్ శకుంతల, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, వీఆర్వో శ్రీనివాసులు, వివిధ శాఖల సిబ్బంది, ఢిల్లీ నవీన్ బృందం తదితరులు ఉన్నారు.

## పదవులు తాత్కాలికం-పార్టీ శాశ్వతం : ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమకుమార్

**కుప్పం, మేజర్‌న్యూస్:** పదవులు తాత్కాలికం-పార్టీ శాశ్వతం మని ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమకుమార్ పేర్కొన్నారు. కుప్పం మండల పరిధిలోని మల్లానూరులోని బూత్ 234లో కెఎస్ఎస్ పరిధిలో వున్న పింఛను దార్లుకు స్థానిక నాయకులతో కలిసి ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమకుమార్ స్వయంగా పింఛన్లు అందజేసారు. ఈ సందర్భంగా



వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని, అప్పటికప్పుడు స్థానిక నాయకులకు దిశా, నిర్దేశం చేసారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర పురోగభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని, స్థానికంగా ఉన్న నాయకులు ప్రజా సమస్యలపై, అభివృద్ధి కార్యక్రమాలు పై, ఎప్పటికప్పుడు అధికారుల వెంటబడి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతి నెల ప్రభుత్వం నిర్వహించే పేదల సేవలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తప్పని సరి (కెఎస్ఎస్) కుటుంబ సాధికార సారథులు పాల్గొనాలని తెలిపారు. అనంతరం మల్లానూరు దళితవాడలో... ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకున్న పార్టీ సానుభూతి పరురాలు, పార్వతమ్మ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బూత్, యూనిట్ ఇన్చార్జిలు నాగార్జున, దామోదర్, సింగిల్ విండో డైరెక్టర్ అన్నాదొరై, పంచాయతీ కార్యదర్శి రమ్యలత మొదలైన వారు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం



**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు బుధవారం ఉదయం ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం డాక్టర్ యుగం ధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో వివిధ రకాల జబ్బుల కోసం 150 మంది వయోవృద్ధులు హాజరైనారు. ఈ వయోవృ ద్ధుల కోసం ప్రత్యేకంగా ఒక గదిని ఏర్పాటు చేశారన్నారు. వయో వృద్ధుల కోసం తాగునీటి సౌకర్యం కూడా కల్పించారన్నారు. ఇందులో బిపి, షుగర్, మోకాలు నొప్పులు, క్యాన్సర్, తల నొప్పి, చెవి నొప్పి, ముక్కు నొప్పి, చెవులో సీము కారుట, నిద్ర సమస్యలు మానసిక ఒత్తిడి, డిప్రెషన్( టెన్షన్) ఆయాసం, ఆస్తమా, దీర్ఘకాలిక దగ్గు, ఊపిరి తిత్తిలో నిమ్ము, వెన్నునొప్పి, మెడ నొప్పి, తలనొప్పి, తల తిరగడం, కీళ్ల నొప్పులు, చేతులు లాగుట, అరికాళ్ళు మంటలు, జ్ఞాపకశక్తి లేక పోవుట,మతిమరుపు వాళ్లకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. నరాలకు సంబంధించిన వాళ్లకు ప్రత్యేకంగా క్యాంపను ఏర్పాటు చేశారు. వయోవృద్ధులకు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని వారికి ప్రత్యేక సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై రైతులకు అవగాహన

**గుడిపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జిఎస్టి విధానాలపై సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ అనే కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు విషయాలపై రైతులకు అధికారులు, ప్రజా ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఇందులో ముఖ్యంగా వస్తువులు, సేవల పన్నును సవరించి వ్యవసాయ, దానికి సంబంధించిన యంత్రాలపైన పన్ను రేటును తగ్గించారన్నారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలు, ఇతర సమాగ్రి ధరలు తగ్గుతాయని గుడిపల్లి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం అన్నారు. మాజీ మండల అధ్యక్షులు రాష్ట్ర వాల్మీకి సంఘం డైరెక్టర్ బాబునాయుడు మాట్లాడుతూ బిందు సేద్యం, స్ప్రింక్లర్లు వంటి నీటినీ ఆదా చేస్తే పద్ధతులను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు వారి శాఖల పరిధిలో జీఎస్టీ తగ్గడం ద్వారా రైతులకు కలిగే ఉపశమనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డ్రోను, డ్రిప్పు పరికరాలను ప్రదర్శించి వాటి వాడకం ఉపయోగాలను వివరించి జిఎస్టి తగ్గింపును రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమనికి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రమేష్ , రెస్కో డైరెక్టర్, మండల జనసేన అధ్యక్షులు అమీర్ , మండల బిజెపి అధ్యక్షులు రామచంద్ర , రెస్కో డైరెక్టర్ బాలు , ఏఎంసీ డైరెక్టర్లు గోపి , ఉదయ్, భాను , కడ అడ్వైజరీ మెంబర్ వెంకటేష్, తాసిల్దార్ సీతారాం, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, సర్పంచులు ,రైతులు ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కుప్పంలో లబ్ధిదారులు ఇళ్ల వద్దకే పెన్షన్ పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలో వేకువజామునుంచి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెల్లి పెన్షన్ల పంపిణీ చేపట్టారు. టీడీపీ మున్సిపల్ అధ్యక్షులు కాణిపాకం వెంకటేశ్, స్థానిక కౌన్సిలర్ జుమ్ దాముతో కలిసి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెల్లి పెన్షన్ నగదు అందజేశారు. పొద్దు పొడవకముందే ప్రతీ నెలా మొదటి రోజునే పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలుకావడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లతో నిరుపేదల జీవితాలకు భద్రత, భరోసా లభిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతోందని ఆయన ఆరా తీశారు.


## ఉపాధ్యాయ సమస్యలపై ధర్నాను విజయవంతం చేయండి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ సమస్యలపై ఉపాధ్యాయులందరూ ఐక్యంగా ఉద్యమించి సమస్యలపై పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఫ్యాక్టో నాయకులు తెలిపారు. విజయవాడ ధర్నా పోరుబాట డివిజన్ స్థాయి సన్నాహక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి డివిజన్ ఫ్యాప్టో ఇంచార్జి బి మురళీకృష్ణ మాట్లాడుతూ ఈనెల 7 వతేది ఫ్యాప్టో, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ లో జరిగే రాష్ట్ర స్థాయి ధర్నా పోరుబాటను ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధర్నా కరపత్రాలను నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డివిజన్ ఫ్యాప్టో నాయకులు తీగల వెంకటయ్య, శ్రీనివాసులు, దేవేంద్ర పెరిమిడి, వెంకటాద్రి, సుధాకర్, భారతి , గుమ్మడి మురళి , ఉదయ్ కుమార్, గోపాలకృష్ణ, రాజవేలు, వెంకటరెడ్డి, జై రామ్, చెంచురాజు గంగమ్మ, రమణయ్య, చంద్రశేఖర్ ,సురేష్, హరి, జయ ప్రకాష్, గురునాథం, ఆర్ గోపాల్, గురప్ప, సురేంద్ర, గోపి తదితరులు పాల్గొన్నారు.

దసరా. అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి

## మండల ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

**నాయుడు పేట, మేజర్‌న్యూస్ :** దసరా పండుగ అందరి జీవితాలు కొత్త వెలుగులో నింపాలని ప్రజలందరిలోనూ దసరా సంతోషాన్ని నింపాలని మండల వైసీపీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్ పేర్కొన్నారు. దసరా నేపథ్యంలో నాయుడు పేట మండల ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచికి విజయానికి



ప్రతీకగా చేసుకునే దసరా పండగలో అందరి జీవితాల్లోనూ కొత్త వెలుగు నింపాలని కోరారు. చెడుపై మంచి, దుష్టశక్తులపై దైవశక్తి విజయానికి ప్రతీక దసరా అని, చెడు ఎంత దుర్మార్గమైనా, శక్తిమంతమైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని ఆయన తెలిపారు.

## సాంబశివమూర్తి కృషి ఎనలేనిది



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కంభంపాటి సాంబశివమూర్తి యూనివర్సిటీకి చేసిన కృషి ఎనలేనిదని పలువురు వక్తలు కొనియాడారు. సంస్కృతి వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి కే సాంబశివమూర్తి పదవి విరమణ మహోత్సవం చెలికాని అన్నారావు సభా భవనంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విసి ప్రొ.జీ.ఎస్ఆర్ కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై గత ఐదు సంవత్సరాలుగా విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం లో సాంబశివమూర్తి సేవలు అభినందనీయమని ప్రశంసించారు. చేపట్టిన ప్రతి కార్యక్రమం బాధ్యతతో నిర్వహించి ఎంతో మంది విద్యార్థులకు వివిధ కోర్సులతో అవార్డులు అందజేశారని తెలిపారు. అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, రిజిస్ట్రార్ కడియం వెంకట నారాయణరావులు మాట్లాడుతూ పరీక్షల విభాగం లో సాంబశివమూర్తి సేవలు ప్రశంసనీయమన్నారు. సీఈగా వర్సిటీకి ఎన్నో సేవలు అందించి పదవీ విరమణ చేస్తున్న సాంబశివమూర్తికి శుభాకాంక్షలు తెలియజేసి వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని శ్రీవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలోడా.పి.టి.జి రంగరామానుజాచార్యులు, వివిధ స్కూల్స్ డీన్స్, విభాగ అధ్యక్షులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవర్స్ పై ఓజిలి వ్యవసాయ శాఖ ర్యాలీ



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలిలో బుధవారం ఓజిలి వ్యవసాయ శాఖ అధికారి ఈ.ఎస్.వరప్రసాద్ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవర్స్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఓజిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి. విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మేలు చేసే విధంగా 12 శాతం ఉన్న జీఎస్టీ ని 5 శాతంకి తగ్గించారని తెలిపారు. పలు రకాల వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ తగ్గించడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. తగ్గిన జీఎస్టీ వివరాలను ప్రతి ఇంటికి చేరేలా అవగాహన కల్పించాలన్నారు. మండల వ్యవసాయ అధికారి ఈ.ఎస్ వరప్రసాద్ మాట్లాడుతూ నానో యూరియా,నానో డి ఏ పి లను వినియోగించే విధానాలను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి,పలువురు రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన సచ్చిదానందం శతజయంతి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ప్రముఖ పండితులు విద్వాన్ సింగరాజు సచ్చిదానందం శతజయంతి వేడుకలు బుధవారం వారి నివాసంలో ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి చెన్నై కు చెందిన తెలుగుభాషావేత్త డా.తూమాటి సంజీవ రావు, టీటీడీ రిటైర్డ్ డిప్యూటీ ఈఓ డా.త్యాగదుర్గం మౌని, సంస్కృతాంధ్ర పరిశోధకులు డా.సముద్రాలదశరథ, ఆచార్య దక్షిణామూర్తి శర్మ, డా.సంధ్య, మృత్యుంజయం, ప్రభాకర్, పతంజలి, నాగార్జున, ఐశ్వర్యలహరి పాల్గొని సచ్చిదానందం చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనతోటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన శిష్య బృందం పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై ట్రాక్టర్ ర్యాలీ



వాకాడు, మేజర్ న్యూస్: మండలంలోని సచివాలయం పరిధిలో బుధవారం సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వాకాడు మండల అధ్యక్షులు దువ్వూరు మధుసూదన రెడ్డి, టిడిపి నాయకులు కాటంరెడ్డి రామలింగారెడ్డి, మాజీ సర్పంచ్ దువ్వూరు భార్గవ్ రామ్ పాల్గొని వ్యవసాయంపై జీఎస్టీ తగ్గుదలపై మాట్లాడారు. ఎంపీడీవో శ్రీ ఎం సాయి ప్రసాద్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గుదల అనేది ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దీన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు మహమ్మద్ ఇక్బాల్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ దీప, జీఎస్టీ ఆఫీసర్ సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ గురించి వివరించారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ సామాజిక భద్రతకు భరోసా

**– కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం సామాజిక భద్రతకు భరోసాగా నిలుస్తోందని కురుగొండ సొసైటీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య పేర్కొన్నారు.బుధవారం మండలంలోని కురుగొండ గ్రామంలో సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ ప్రక్రియలో ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఉద్దేశించబడిందన్నారు. పలు బలహీన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు దివ్యాంగ వర్గాల ప్రజలకు నెలవారీ పింఛన్ అందించబడుతుందన్నారు. దేశంలో ఎన్నికలకు పోయేవారికి ఈ సూపర్ సిక్స్ పథకాలు రోల్ మోడల్ కానుందని టిడిపి నేత కావులూరు చక్రపాణి పేర్కొన్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సారధ్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఆయన వెంట పి .రాధాకృష్ణారెడ్డి, కృష్ణయ్య, ఆర్ .మణి, కె.మస్తానయ్య, ఎస్ .మాధవయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన కలెక్టర్



**యాదమరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఓటివారిపల్లి ఎస్‌టికాలనీ లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని కాశిరాల పంచాయతీ గ్రామ సచివాలయ పరిధిలో ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో కలెక్టర్ పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం మండల పరిధిలోని వెల్నెస్ సెంటర్లు, పి హెచ్‌సిలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీ నిర్దేశించిన కాలం లోపు పూర్తి చేయాలన్నారు. గ్రామస్తులు తమ సమస్యలకు సంబంధించి అర్జీలకు కలెక్టర్ కు సమర్పించారు. అనంతరం కాశిరాల గ్రామ సచివాలయ పరిధిలోని వెల్నెస్ సెంటర్ ను పరిశీలించి వైద్య పరీక్షలకు అవసరమైన వైద్య పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని, అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఓటివారిపల్లి లోని ఎస్టి కాలనీకి చెందిన గ్రామస్తులు తమకు ఇంటిపట్టా, తాగునీరు, సిసి రోడ్లు మంజూరు చేయాలని కోరగా, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని పంచాయతీరాజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మాదిరెడ్డి పల్లె పి హెచ్ సి ని పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. పి హెచ్ సి లో విలేజ్ సెక్రెటరీ మెరుగైన నీటి సౌకర్యం, పారిశుద్ధ్యం కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పి హెచ్ సి కాంపౌండ్ లో గల పాత భవనాన్ని తొలగించి కొత్త భవన నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో యాదమరి మండల తహశీల్దార్ పార్థసారథి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ దీపా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ పెన్షన్లు..

**శ్రీ తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వనున్నట్లు శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్ మైనార్ మహేష్ యాదవ్ తెలిపారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను 36,42 డివిజన్లలో, సప్తగిరి నగర్, సుందరయ్య నగర్ తదితర ప్రాంతాలలో గంగమ్మ గుడి చైర్మన్ మైనర్ మహేష్ యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రతినెల ఒకటో తేదీని పెన్షన్లు పంపిణీ చేస్తూ వారి కళ్ళల్లో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమని చెప్పారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల గుండెల్లో సీఎం చంద్రబాబు చిరస్థాయిగా నిలచి పోయారని చెప్పారు. రాబోయే రోజులలో తమ అధినేత చంద్రబాబు నాయుడుతో పాటు ఐటీ శాఖ మంత్రి యువ నేత నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం నెంబర్ వన్‌గా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. టిడిపి డివిజన్ అధ్యక్షులు ఆవుల శంకర్ యాదవ్, రవిశంకర్ యాదవ్, కాకర్ల రూపేష్, ఆముదాల వెంకటేష్, అబ్దుల్లా, ఆవుల శ్రీనివాసులు, ముని, శేషాద్రి, గౌస్ బాషా, యాసిన్ బాషా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కెవి.చౌదరిని సత్కరించిన తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్ :** ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కెవి.చౌదరిని బుధవారం తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు.తిరుపతికి చెందిన కె.వి చౌదరి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కావడం పట్ల తమకెంతో సంతోషకరంగా ఉందని తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మోహన్ కుమార్ రాజు,కార్యదర్శి వాసుదేవన్ తెలిపారు.తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అభివృద్ధికి కె.వి చౌదరి ఎంతో కృషి చేశారని వారు కొనియాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కావడం పట్ల చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వారధి లాగా ఆయన సేవలు అందిస్తారని పేర్కొన్నారు. తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ నందు.ఉన్న సమయంలో కె.వి చౌదరి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం కాకుండా ప్రభుత్వానికి అటు వ్యాపారస్తులకు వారధిగా పని చేశారు.వ్యాపారుల సమస్యల పరిష్కరించడంలో కేవీ చౌదరి కీలక పాత్ర పోషించారన్నారు. తిరుపతిలో వ్యాపారులకు మంచిపేరు ప్రఖ్యాతులు రావడానికి కారణం కేవీ చౌదరి ఎంతో కష్టపడి పనిచేశారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా జీఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడు వ్యాపారులకు ఉన్న ఎన్నో అనుమానాలను అధికారులతో చర్చించి పరిష్కరించిన ఘనత కె.వి. చౌదరి దక్కుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రెండు స్లాబ్లు చేయడానికి కారణం రాష్ట్రచాంబర్ ఆఫ్ కామర్స్ కృషి కూడా ఉందని గుర్తు చేశారు. ధరలు తగ్గడానికి కొంత వరకు చాంబర్ ఆఫ్ కామర్స్ ఇటు కేంద్రానికి అటు రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు విన్నపాలు చేయడంతోనే జీఎస్టీ కొన్ని వస్తువుల ధరలు తగ్గాయన్నారు. కెవి చౌదరి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ కోశాధికారి అయ్యప్ప, కార్యవర్గ సభ్యులు మలిశెట్టి రవి, చక్రపాణి,శ్రీధర్,మధుసూదన్ రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

## వైసీపి డిజిటల్ బుక్ యాప్ పోస్టర్లు విడుదల



**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలపై అన్యాయంగా అక్రమంగా కేసులు పెట్టి భ్రాంతులకు గురిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మీకు నేనున్నాను అంటూ వారికి భరోసా కల్పించేందుకు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సూళ్లూరు పేట వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సహ కారంతో బుధవారం సూళ్లూరుపేట మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి . డిజిటల్ యాప్ పోస్టర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సేవలను వదిలి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలపై వేదింపు చర్యలకు 'పాల్పడుతూ రెడ్ బుక్ పేరుతో కేసులు పెట్టి పార్టీని అనగదొక్కలన్న ఆలోచన తప్పా మరొకటి వదన్నారు. ఈ కార్యక్రమంలో జెట్టి వేణు, అయితా శ్రీధర్, యుగంధర్, చిన్ని, రామక్రిష్ణారెడ్డి, అలవలసురేష్, శ్రీరామమూర్తి, మాదర పాక సురేష్, ప్రసాద్, సురేష్, రవి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేస్తే ఆరోగ్యవంతంగా ఉంటాం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :** ఆరోగ్యవంతులు తొంభై రోజులకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం తంగా ఉంటామని, రక్తదానంతో పోయే ప్రాణాలను కాపాడవచ్చునని, అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని, రక్తదానం చేయడం చాలా గొప్ప విషయమని తిరుపతి ప్రసూతి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రసన్న కుమార్ ఠాగూర్ అన్నారు. మండలంలోని స్వర్ణముఖి మహిళ పర స్పర సహకార సంఘం కార్యాలయంలో రక్తదాన దినోత్సవం సంద ర్భంగా రక్తదాన శిబిరం జరిగింది. రక్తదాన కార్యక్రమంలో యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయగా ప్రసూ తి ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొని రక్త యూనిట్స్ సేక రించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డాక్టర్ ప్రసన్నకుమార్ ఠాగూర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన సమాజానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు. బుధవారం చేపట్టిన రక్తదాన శిబిరంలో 20 మంది రక్తదానం చేయడం సంతో షించదగ్గ విషయమన్నారు. అనంతరం స్వమెక్స్ సీఈఓ సంగీతం విశ్వనాథ్ మాట్లాడుతూ మెటర్నటీ ఆసుపత్రికి ప్రతి సంవత్సరం పలు రక్తదాన శిబిరాలు ద్వారా రక్తం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్వమాక్స్ సిబ్బంది సుబ్రమణ్యం, రవి, రామనాధం, విజయ్, కౌసల్య, ఉమ, యశోద, ఢిల్లీరాణి, ప్రశాంత్, నిరంజన్, శివ, నరేష్, యుగంధర్ పాల్గొన్నారు.






















# అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో మలయప్ప స్వామి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన బుధవారం రాత్రి అశ్వవాహనంపై కల్కి అలంకారంలో మలయప్ప స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి7 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్లు వేదమంత్రాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించు కున్నారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియాలను నియమించే నియామకుడు. పరమాత్మను అశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వవాహనాదిరూఢుడై కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండాలని, నామ సంకీర్తనాదులను ఆశ్రయించి తరించాలని ప్రబోధిస్తున్నాడు. బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన గురువారం ఉదయం 6



నుండి 9 గంటల వరకు స్వామిపుష్కరిణిలో స్నపన తిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తారు. రాత్రి 8.30 నుండి 10గంటల వరకు ధ్వజావరోహణం జరుగనుంది. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్ స్వామి, తిరుమల చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, సివిఎస్వో మురళికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## జీవనశైలితో ఆహారపు అలవాట్లు మారాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** చిన్న వయస్సులోనే గుండె సమస్యలతో ఆసుపత్రిలో కేసులు పెరుగుతున్నాయని, జీవనశైలి ద్వారా గుండె వ్యాధి ముప్పు వేగంగా పెరుగుతుందని, ఆరోగ్యం పట్ల నిరంతరం శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని వాసు కార్డియో కేర్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పి. వాసుదేవ తెలిపారు. తిరుపతి వేదికగా నిర్వహించిన యోగా నేచురోపతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందులో పాల్గొన్న 450 మందిలో వారి బరువు, రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలలో గణనీయమైన మెరుగుదల కనిపించిందన్నారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదు, ఇది మానసిక ఒత్తిడి తగ్గించి గుండె పనితీరును సమతుల్యం చేస్తుందన్నారు. చాలా మంది రోగులు పెద్ద సమస్య వచ్చాకే డాక్టర్లను కలుస్తారని, అప్పటికి నష్టం ఎక్కువ అయిపోతుందన్నారు. యోగా, వ్యాయామం ప్రతి రోజూ తీసుకోవాల్సిన ఔషధాల్లాంటివని చెప్పారు. అధిక రక్తపోటు, ఊబకాయం, మధుమేహం, కూర్చునే అలవాట్లు ఇవన్నీ కలిసే ఈ ప్రమాదాన్ని పెంచుతున్నాయన్నారు. ఏపీలో ఇటీవల జరిగిన ఒక సర్వే ప్రకారం, తిరుపతిలో వృద్ధులలో మూడింట ఒక వంతు మందికి పైగా మెటబాలిక్ సిండ్రోమ్ ఉన్నట్లు బయటపడిందని, దీంట్లో అధిక బీపీ, అధిక బ్లడ్ షుగర్, పొట్ట చుట్టు కొవ్వు పెరగడం వంటి లక్షణాలు ఉన్నాయన్నారు. ఈ పరిస్థితిలో యోగా, వ్యాయామం ఎంత ముఖ్యమో వైద్య పరిశోధనలు స్పష్టంగా చెబుతున్నాయన్నారు.

## మండలంలో ఘనంగా భరోసా పింఛన్ల పంపిణీ



**శాంతిపురం మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పండుగలో భాగంగా, బుధవారం (01-10-2025)న మండల పరిధిలోని ఎంకేపురం, సోనియాగానిపల్లి సంతూరు దండి కుప్పం గ్రామాల్లో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై, లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ కేవలం ఒక ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, విధవలు, వికలాంగులు వంటి అర్హులైన వర్గాల పట్ల చూపుతున్న సానుభూతి మరియు సంక్షేమానికి నిదర్శనం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరి కష్టాలను గుర్తించి, ప్రజల పక్కన నిలబడతుందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని భరోసా ఇచ్చారు. తదుపరి, స్థానిక ప్రజల సమస్యలను, గ్రామ అభివృద్ధి అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాల వల్ల పొందుతున్న లాభాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుంజర్లపల్లి సర్పంచ్ విజయరామిరెడ్డి, పలువురు టిడిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లలిత త్రిపుర సుందరీ దేవి అలంకరణలో ముత్యాలమ్మ



**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** రొంపిచెర్ల లో వెలసిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు లలిత త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. బుధవారం ఆలయ అర్చకులు శెట్టిపల్లి గుణశేఖర్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు, అమ్మవారి ప్రత్యేక అలంకరణకు ఉభయ దారులుగా రొంపిచెర్ల గ్రామపంచాయతీ, రొంపిచెర్ల కు చెందిన చంద్రశేఖర్, కోమల దంపతులు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.



## సర్వీస్ రోడ్డు విస్తరణ పనులకు సర్వే

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ ఆఫీస్ సర్కిల్ వద్ద ఉన్న బ్రిడ్జి వద్ద తరచుగా జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, హెచ్.పి పెట్రోల్ బంక్ దగ్గర నుండి స్మశాన వాటిక వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ పనుల పై బుధవారం సర్వే కార్యక్రమంను నిర్వహించారు. ఈ సర్వేలో కడా అడ్వైజర్ ఎస్.రాజ్‌కుమార్, మున్సిపల్ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము సంబంధిత రెవెన్యూ సర్వే అధికారులతో కలిసి పాల్గొన్నారు.

## కుప్పానికి కేంద్రీయ విద్యాలయం



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పానికి కేంద్రీయ విశ్వవిద్యాలయం రావడం పట్ల నాయకులు కుప్పం ప్రజలు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు దేశ రాజధాని ఢిల్లీ పర్యటన పూర్తి చేసుకున్నారు. ఆ కొన్ని గంటలకే ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం శుభవార్త చెప్పింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం కుప్పం నియోజకవర్గ విద్య వ్యవస్థ అభివృద్ధికి దోహదపడుతుందని..అలాగే గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు సరి అవుతాయని నాయకులు, ప్రజలు అభిప్రాయపడ్డారు.





## పుష్ప తేరుపై ఊరేగిన మూలస్థాన ఎల్లమ్మ

- దుర్గాదేవిగా అమ్మవారు సాక్షాత్కారం
- పురవీధుల్లో ఊరేగింపు
- కర్పూర నీరాజనాలు సమర్పించిన మహిళలు

**చంద్రగిరి , మేజర్ న్యూస్ :** చెక్కభజనలు కోలాటాలు, ఓం శక్తి మాలలు ధరించిన భక్తుల సంకీర్తనలు తో అమ్మవారి పుష్పతేరు వైభవంగా ముందుకు సాగింది. చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు బుధవారం నిర్వహించిన పుష్ప తేరు అత్యంత వైభవంగా జరిగింది. చంద్రగిరి గ్రామ దేవత మూలస్థాన ఎల్లమ్మ అమ్మవారు పుష్ప తేరుపై కొలువై భక్తులకు దుర్గాదేవి అలంకరణలో దర్శన భాగ్యం కల్పించారు. డిసిసి బ్యాంక్ చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, అగరాలకు చెందిన తూకాకుల జయచంద్ర రెడ్డి, చంద్రగిరి రాఘవేంద్ర బేకరీ యాజమాన్యం ఈశ్వర్ రెడ్డి, జగన్, వారి కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించి పుష్ప పల్లకికి కావాల్సిన వస్తు సామాగ్రిని సమకూర్చారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం వేకువ జామున అమ్మవారిని మేల్కొల్పి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రధాన అర్చకులు అరుణ సూరి సహా అర్చక బృందంతో కలిసి విశేష పూజలు నిర్వహించి అర్చనలు అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారి ఆలయంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు ఉత్సవ విగ్రహాన్ని ఆలయ అలంకార మండపానికి తీసుకువచ్చి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి, పట్టు పీతంబరాలతో విశేష నగలతో అమ్మవారిని, దుర్గాదేవిగా అలంకరించారు. వేద మంత్రాల నడుమ సాంప్రదాయ బద్ధంగా పుష్ప తేరుపై దుర్గాదేవిగా ఉన్న మూలస్థాన ఎల్లమ్మనుఅధిష్టించారు. అమ్మవారు పుష్ప తేరుపై దుర్గాదేవి అలంకరణతో అధిరోహించి భక్తులను కటాక్షించారు. అమ్మవారు పుష్ప తేరు చంద్రగిరి పురవీధుల్లో ఊరేగగా భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి కర్పూర నీరాజనాలు సమర్పించారు. పుష్ప తేరుపై అమ్మవారు ఆశీస్సులు కావడంతో అమ్మవారి పుష్పతేరును లాగడానికి భక్తులు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఈవో మమత, ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గోపాల్ రెడ్డి, గోపీనాథ్, వెంకటముని, భారతి, మునిరత్నమ్మ, దుర్గ, పాపమ్మ, దేవి, యోగానంద, సప్న పలువురు నాయకులు పాల్గొన్నారు.

**నేడు పుష్ప పల్లకి:** చంద్రగిరి పట్టణం గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విజయదశమి సందర్భంగా గురువారం పుష్ప పల్లకిని నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. వాహన సేవలో అమ్మవారు మహిషాసుర మర్ధిని అలంకరణతో భక్తులకు కటాక్షించనున్నారు. దీంతో అమ్మవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు పూర్తవుతాయి.

### దుర్గాదేవి అలంకరణలో భక్తులకు అభయమిచ్చినమిట్ట గంగమ్మ

చంద్రగిరి ద్వారకా నగర్ లో వెలసిన శ్రీ మిట్ట గంగమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారు బుధవారం దుర్గాదేవి అలంకరణలో భక్తులకు అభయమించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు సుబ్బు స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి సింహ వాహనంపై అధిష్టించి చంద్రగిరి పురవీధుల్లో ఊరేగించారు. చంద్రగిరి ప్రజలు అమ్మవారికి కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఉభయ దాతలు భక్తులు పాల్గొన్నారు.

## ఎంజీఎం హాస్పిటల్స్ లో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛతాహీసేవా కార్యక్రమం

- ఎంజీఎం డైరెక్టర్ గుడ్లూరు మయూర్




**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ పరిధిలో -స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శ్రీకాళహస్తి మునిసిపల్ కమీషనర్ భవాని ప్రసాద్ , శ్రీకాళహస్తి తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, ఎంజీఎం డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మున్సిపాలిటీ పరిధిలో పని చేసే దాదాపు 150 మంది పారిశుధ్య కార్మికులు, వైద్య సిబ్బంది కి మెడికల్ క్యాంపు నిర్వహించి అవసరమగు మందులు కూడా పంపిణి చేసారు. కమీషనర్ భవాని ప్రసాద్ మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులకు ఎంజీఎం హాస్పిటల్స్ వారు మెడికల్ క్యాంపు నిర్వహించి నందులకు ఎంజీఎం హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ కి ధన్యవాదములు తెలిపారు. తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రజలకు ఎంజీఎం యాజమాన్యం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తోందని డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ కి అభినందనలు అని తెలిపారు. ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ మయూర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కార్మికులకు మెడికల్ క్యాంపు నిర్వహించామని ఎంజీఎం హాస్పిటల్స్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అన్ని సేవలు ఉచితంగా అందుబాటులో కలవని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం హాస్పిటల్స్ డాక్టర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ నేతకు జనసైనికులు పరామర్శ



**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** పెళ్లకూరుకి చెందిన మాజీ స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు ఇటీవల హాస్పిటల్ లో చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో బుధవారం నాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు మల్లాం విజయ్ పరామర్శించారు. అనంతరం అయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మండల అధ్యక్షులు వెంట నాయుడుపేట ఏ.ఎం.సి డైరెక్టర్ కామిరెడ్డి కేశవ రెడ్డి, జనసేన నాయకులు పిన్నాబత్తిన సందీప్, కత్తి కార్తీక్ ,తాళ్ళ సుధీర్, టీడీపీ నాయకులు మల్లెమాల సుమన్ రెడ్డి, బీజేపీ నాయకులు నీలం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్యే గురుజాల కృషితో కేంద్ర విశ్వవిద్యాలయం

**చిత్తూరు టిడిపి మహిళా అధ్యక్ష కార్యదర్శులు**

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్: చిత్తూరులో కేంద్రీయ విద్యాలయంపై ఫలించిన ఎమ్మెల్యే జగన్ మోహన్ కృషి కారణంగా ఏపీలో 4 కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ కమిటీ ఆన్ ఎకనామిక్ అఫైర్స్ లో ఆమోదం రావడం పట్ల చిత్తూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లీలావతి, చిత్తూరు నగర అధ్యక్షురాలు నళిని తిరు కుమార్ చిత్తూరు నగర ప్రధాన కార్యదర్శి సబిత హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందని తెలిపారు.

# నైట్ పూల మార్కెట్ ను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలో పూల మార్కెట్ ను మంగళవారం అర్ధరాత్రి ఏఎంసీ ఛైర్మన్ జీఎం రాజు పరిశీలించారు.దసరా పండుగ సందర్భంగా చామంతి పూలను కొనుగోలు చేసేందుకు కర్ణాటక, తమిళనాడుకు చెందిన వ్యాపారులు కుప్పానికి తరలిరాగా పట్టణ ప్రధాన రహదారి పై ఏర్పాటు చేసిన పూల మార్కెట్ ను ఛైర్మన్ పరిశీలించారు.కుప్పంలో పూల వ్యాపారానికి ఎలాంటి గేటు, కమిషన్ లేకపోవడంతో రైతులకు మరింత గిట్టుబాటు ధర లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. అంత రాత్రిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.ఎం.రాజును బస్టాండ్ లో చూడటంతో పూల వ్యాపారస్థులు సంతోషం వ్యక్తం చేశారు.



# వైసీపీ నేత, ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని నాయుడుపేట మండల ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి నగరంలోని మిథున్ రెడ్డి నివాసంలో ఆయనను మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మిథున్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి, సన్మానించి, ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన మండల వైకాపా అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి

**ఓజిలి,మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎంపీ మిథున్ రెడ్డిని ఓజిలి వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం తిరుపతి నగరంలోని మిథున్ రెడ్డి నివాసంలో ఆయనను మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తోపాటు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మిథున్ రెడ్డికి పుష్ప గుచ్చాలు అందజేసి, సన్మానించి, ముందస్తు దసరా శుభాకాంక్షలు మండల వైకాపా అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి తెలియజేశారు. ఆయన వెంట ఓజిలి వైకాపా నాయకులు తదితరులు ఉన్నారు.



# బ్రహ్మోత్సవాల్లో రూ.9.41 కోట్లతో అభివృద్ధి పనులు : టీటీడీ సిఈ సత్యనారాయణ

**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారికి ఈ ఏడాది నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో ఇంజినీరింగ్ విభాగంలో ఆధ్వర్యంలో రూ.9.41 కోట్లు సివిల్, ఎలక్ట్రికల్, బ్రాడ్‌కాస్టింగ్ విభాగానికి రూ.5.61 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు టీటీడీ సిఈ సత్యనారాయణ తెలిపారు. తిరుమలలోని రాంభగీచా–2లో గల మీడియా సెంటర్‌లో బుధవారం ఉదయం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో ఇంజినీరింగ్ విభాగం సేవలను వివరించారు. ఈ సందర్భంగా సిఈ మాట్లాడుతూ, శ్రీవారి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా బ్రహ్మోత్సవాలకు ఆరు నెలల ముందు నుండి ప్రణాళికాబద్ధంగా సివిల్ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం కాటేజీలు, విశ్రాంతి సముదాయాలకు మరమ్మతులు చేసి అందుబాటులో ఉంచామని తెలిపారు. నాలుగు మాడవీధుల్లో భజన మండపాలు, పుష్కరిణికి మరమ్మతులు, గ్యాలరీల ఏర్పాటు, క్యూలైన్లు, తిరుమల రెండు ఘాట్ చేసినట్లు మరమత్తులు చేసినట్లు వివరించారు. వాహనాల పార్కింగ్ కోసం తిరుమల, తిరుపతిలో పార్కింగ్ ప్రదేశాలను అభివృద్ధి చేశామన్నారు. భక్తులకు అవసరమైన సమాచారం అందించేందుకు 20 ప్రాంతాలలో హెల్ప్‌డెస్కులు, పోలీస్ శాఖవారి ఆధ్వర్యంలో 12 మే ఐ హెల్ప్ యు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం సైన్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిరంతరాయంగా నీరు, విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నామన్నారు. మొదటిసారిగా డిజాస్టర్ మేనేజ్ మెంట్ కు అవసరమైన అన్ని రకాల వస్తువులు అందుబాటులో ఉంచినట్లు తెలియజేశారు. గ్యాలరీలలో మెరుగైన సౌకర్యాలు కల్పించామని, మరుగుదొడ్ల వద్ద ప్రవేశ, నిష్క్రమణ గేట్లు ఏర్పాటు చేశామన్నారు. ఈఈ – 1 సుబ్రమణ్యం మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తిరుమలలోని పార్కింగ్ ప్రాంతాలను అభివృద్ధి చేసి, వాహనాలు నిలిపేందుకు మార్కింగ్, ఆయా ప్రాంతాలకు పేర్లు, అందుకు సంబంధించిన సైన్ బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. రెండు ఘాట్ రోడ్లలో మరమత్తులు చేసినట్లు వివరించారు.



అనంతరం ఎలక్ట్రికల్ డిఇ చంద్రశేఖర్ మాట్లాడుతూ, భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తిరుమలలో వివిధ దేవతామూర్తులతో కూడిన విద్యుద్దీపాల కటౌట్లు, ఎల్ఇడి ఆర్చీలు, తోరణాలు ఏర్పాటు చేశామన్నారు. 3డి డైమెన్షన్‌లో గరుడ వాహనంపై మలయప్ప, జిఎన్‌సి టోల్‌గేట్ నుండి రాంభగీచా అతిథి సముదాయం వరకు అదనంగా విద్యుద్దీపాలంకరణ చేపట్టినట్టు వివరించారు. శ్రీవారి వాహన సేవలు ఎక్కువ మంది భక్తులు వీక్షించేందుకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో 23, తిరుమలలో వివిధ ప్రాంతాలలో మొత్తం 13 ఎల్ఇడి వీడియో డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటుచేసినట్టు వివరించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారి డా టి.రవి, ఈఈ వాటర్ వర్క్స్ సుధాకర్ బాబు పాల్గొన్నారు.

# చేనేత వస్త్ర సంతను విజయవంతం చేయండి : బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సేవా పక్షోత్సవాల సందర్భంగా చిత్తూరు నగరంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం గాంధీ జయంతి ని ఘనంగా నిర్వహించనున్నామని బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేనేత వస్త్ర సంత ను పిసిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిందని,భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన స్వదేశీ పిలుపుమేరకు స్వదేశీ వస్తువులను వాడండి. మరొక స్వదేశీ ఉద్యమంలో భాగస్వామ్యం కండి. దేశ ఆర్థిక ప్రగతికి దోహదపడండని, నేడుజరగబోయే చేనేత సంతలో పాల్గొని చౌకగా లభించే చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని తెలిపారు.



# ఎన్టీఆర్ భరోసా పింఛన్ సామాజిక భద్రతకు భరోసా

**– కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య**

**ఓజిలి,మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం సామాజిక భద్రతకు భరోసాగా నిలుస్తోందని కురుగొండ సొసైటీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య పేర్కొన్నారు.బుధవారం ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామంలో సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ ప్రక్రియలో ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఉద్దేశించబడిందన్నారు.పలు బలహీన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు దివ్యాంగ వర్గాల ప్రజలకు నెలవారీ పింఛన్ అందించబడుతుందన్నారు. ఈ పథకం ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు నిరుపేద వితంతు మహిళలు, హిజ్రాలు, కిడ్నీ వ్యాధి గ్రస్తులు మొదలైన వారికి వర్తిస్తుందన్నారు.లబ్ధిదారులకు ప్రభుత్వం నెలకు ఒక నిర్దిష్ట మొత్తాన్ని పింఛన్ రూపంలో ఇంటి వద్దనే చెల్లిస్తుందన్నారు. పేద, దివ్యాంగ, వృద్ధులకు ఆర్థిక భరోసాను ఇస్తుందన్నారు.ఆర్థిక స్వతంత్రతకు దోహదం చేస్తుందన్నారు.ఈ పింఛన్‌తో లబ్ధిదారులు ఇతరులపై ఆధారపడకుండా తాము స్వతంత్రంగా జీవించగలగడం సాధ్యం అవుతుందన్నారు.ఈ పథకం పేదరికాన్ని తగ్గించేందుకు గట్టి ముందడుగని ప్రాథమిక అవసరాల కోసం కనీస ఆదాయం అందుతుందన్నారు.దేశంలో ఎన్నికలకు పోయేవారికి ఈ సూపర్ సిక్స్ పథకాలు రోల్ మోడల్ కానుందని టిడిపి నేత కాపులూరు చక్రపాణి పేర్కొన్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సారధ్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఆయన వెంట పి .రాధాకృష్ణారెడ్డి, కృష్ణయ్య, ఆర్ .మణి, కె.మస్తానయ్య, ఎస్ .మాధవయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ నేత, ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి

**ఓజిలి,మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎంపీ మిథున్ రెడ్డిని వైకాపా సీనియర్ నాయకులు వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం తిరుపతి నగరంలోని మిథున్ రెడ్డి నివాసంలో ఆయనను మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తోపాటు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మిథున్ రెడ్డికి పుష్ప గుచ్చాలు అందజేసి, సన్మానించి, ముందస్తు దసరా శుభాకాంక్షలు వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డితెలియజేశారు. ఆయన వెంట ఓజిలి వైకాపా నాయకులు తదితరులు ఉన్నారు.



## చిన్నమస్తాదేవి రూపంలో దుర్గాదేవి భక్తులకు దర్శనం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువులో వెలసియున్న శక్తి పీఠం నందు బుధవారం దశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు పదవ రోజు కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీమహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరిశక్తి పీఠాదీశ్వరి రమ్యానంద భారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి. చిన్నమస్తాదేవికి విశేష పంచామృత అభిషేకం, హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మరకత శక్తికాళీ దేవికి ఛిన్నమస్తా దేవి రూప అలంకరణలో , విశిష్ట పూజ, హెూమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీ మూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి చిన్నమస్తా దేవి రూప అలంకరణలో దర్బారు సేవా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శక్తి పీఠం ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** పాలసముద్రం మండలం వన దుర్గాపురం గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు,ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్ పాల్గొన్నారు. ప్రజల వద్దకే ప్రజా ప్రతినిధులు, పారదర్శక పాలన తమ నినాదమని వారు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు ఇందిరమ్మ, తెలుగుదేశం నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## పండగ వాతావరణంలో పింఛన్లు పంపిణీ

**కుప్పం,మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పండుగ కార్యక్రమం ఘనంగా జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పండుగలో భాగంగా బుధవారం కుప్పం మున్సిపాలిటీ 10 క్లస్టర్‌లో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పి.ఎస్. మునిరత్నం హాజరై, లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ కేవలం ఒక ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, వికలాంగులు వంటి అర్హులైన వర్గాల పట్ల చూపుతున్న సానుభూతి మరియు సంక్షేమానికి నిదర్శనం అని తెలిపారు.కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరి కష్టాలను గుర్తించి, ప్రజల పక్కన నిలబడతుందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని భరోసా ఇచ్చారు. తదుపరి, స్థానిక ప్రజల సమస్యలను, గ్రామ అభివృద్ధి అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాల వల్ల పొందుతున్న లాభాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ , మాజీ ఏఎంసీ చైర్మన్ సత్తేంద్ర శేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ సోమశేఖర్ ,కౌన్సిలర్ దాము ,జాకీర్ అహ్మద్ ,యూనిట్ ఇంచార్జ్ ఆర్ఆర్ రవి, 20 వ పార్టీ ప్రెసిడెంట్ శ్రీధర్ , తెలుగుదేశం పార్టీ విస్తరణ సభ్యులు మంజునాథ్ ,కో యూనిట్ నాను ,గంగమ్మ గుడి డైరెక్టర్ నరేష్,బూత్ కన్వీనర్ ఉమర్, కాసిం,బాలు ,జహీర్ ,రాజేంద్ర ప్రసాద్ ,ముజీబ్ ,గీతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మహిషాసుర మర్ధినిగా భక్తులకు దర్శనం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని సురావరిపల్లి గ్రామంలోని ఏకవీరశూర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో సురభి గోసంరక్షణ శాలలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగ మహిషాసుర వర్ధిని దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం పదవరోజు నిర్వహించిన శౌర్యం, ధైర్యం, విజయం ప్రసాదించే తల్లిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ధూని పూజ, దుష్ట శక్తుల నిర్మూలన ప్రతీక, గోపూజ, గోమాతకు వినయ పూర్వక అర్చన అమ్మవారికి మంగళ హారతులు సమర్పించారు. అమ్మవారు ఈ అవతారాన్ని చర్చించిన భక్తులు ధైర్యం విజయం శత్రు నాశనం ప్రసాదాలని ప్రార్థించారు. దసరా ఉత్సవాలలో శక్తి భక్తి ఆనందంతో భక్తులు వైభవంగా ఆకట్టుకున్నారు. దర్శన నిమిత్తం వచ్చిన భక్తులకు ఏకవీర సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కార్యనిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీవారి చక్రస్నానంకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఎస్పీ ఎస్.సుబ్బరాయుడు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో చివరిఘట్టమైన చక్రస్నానం గురు వారం జరుగుతుంది. ఉదయం 6 గంటల నుండి 9 గంటలవరకు తిరుమలలోని వరాహస్వామివారి ఆల యం వద్ద గల స్వామి పుష్కరిణిలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు, చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనం, అనంతరం చక్రస్నానం నిర్వహిస్తారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా పటిష్టమైన భద్రతాఏర్పాట్లు చేపట్టారు. భక్తుల కు ఇబ్బందులు కలగకుండా పుష్కరిణిలో ప్రత్యేక గ్యాల రీలు, స్నానఘట్టాలు ఏర్పాటు చేశారు. భద్రతాపరంగా పోలీసులు, టీటీడీ భద్రతా సిబ్బందితో పాటు ఎన్‌డిఆర్ ఎఫ్, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, ఈతగాళ్లు కూడా అప్రమత్తం గా విధులు నిర్వర్తిస్తారు. చక్రస్నానం పవిత్రత రోజంతా కొనసాగుతుందని, భక్తులు సహనం, క్రమశిక్షణ పాటించి పుష్కరిణిలో స్నానం ఆచరించాలని సూచిం చారు. రద్దీ నియంత్రణ కోసం విడతల వారీగా భక్తుల ను పుష్కరిణిలోకి అనుమతించి స్నానం చేయిస్తారు. భక్తులు సంయమనతో స్నానం చేయాలి. చిన్నపిల్లలు, వృద్ధులు తప్పనిసరిగా పెద్దల సమక్షం లోనే రావాలి. భక్తులు స్వామి వారిని ముంచే సమయంలో మాత్రమే కాకుండా, రోజు మొత్తం పవిత్ర స్నానాలు ఆచరించవచ్చు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణ, సమన్వయం పాటించాలని విజ్ఞప్తి. స్నానం చేసే సమయంలో విలువైన ఆభరణాలు, బ్యాగులువంటివి తీసుకురాకూడదు. భక్తుల సౌకర్యార్థం నాలుగు దిక్కులా ప్రత్యేక ఇన్ ఎగ్జిట్ పాయింట్లు ఏర్పాటు చేశారు. టిటిడి ఈఓ అనిల్‌కుమార్ సింగల్, ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు, సివి ఎస్ఓ మురళీకృష్ణ, ఐపీఎస్ జేఈఓ వీరబ్రహ్మం తిరుమల పుష్కరిణివద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.





శ్రీవారి చక్రం పుష్కరిణిలో స్నానం చేసిన అనంతరం వేలాది మంది భక్తులు ఏకకాలంలో పవిత్ర స్నానాలు ఆచరించే నేపథ్యంలో భద్రత, రక్షణ, రద్దీ నియంత్రణ అంశాలపై క్షుణ్ణ సమీక్ష జరిగింది.కోనేరు వద్ద రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేశారు. మహిళా భక్తుల భద్రత కోసం మహిళా కానిస్టేబుళ్లు ప్రత్యేకంగా విధులు నిర్వహిస్తున్నారు. పుష్కరిణి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరా పర్యవేక్షణ, పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతర పహారాకాస్తున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, పరిపాలన రామకృష్ణ, డిఎస్పీలు విజియో రాం కుమార్, విజయశేఖర్ తిరుమల, విజిలెన్స్ అధి కారులు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయం మండలంలోని రైతు సేవా కేంద్రాలలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పథకంలో భాగంగా ట్రాక్టర్లు, ట్రాక్టర్ విడిభాగాలు, వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రిప్ పరికరాలు, పాలక్యాన్లు మొదలైన రైతులకు ఉపయోగపడే వస్తువులపై జిఎస్టి 12 శాతం నుండి 5 శాతంకు ప్రభుత్వం తగ్గించినట్లు వివరించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్, వ్యవసాయ అధికారి మోహన్ కుమార్, వెటర్నరీ డాక్టర్ దినేష్ ఏఈఓ శివ శంకర్ పాల్గొన్నారు.



## జీఎస్టీ తగ్గింపు.. పేదలకు సూపర్ గిఫ్ట్



**కుప్పం, మేజర్‌న్యూస్:** జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి వర్గాలకు ఎన్డీయే ప్రభుత్వం సూపర్‌గిఫ్ట్ ఇచ్చిందని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గవర్నమెంట్ జీఎస్టీ తగ్గించడం వలన రైతులకు అన్ని రకాలుగా ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు.సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌లో భాగంగా గతంలో 12శాతం జీఎస్టీ ఉన్న వ్యవసాయ యంత్రాలు వ్యవసాయ పనిముట్లు 7 శాతం జీఎస్టీ తగ్గి 5శాతం జీఎస్టీతో రైతులుకి అందుబాటులోకి వస్తున్నట్లు తెలిపినారు. వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు పనిముట్లపై ఇప్పుడు కేవలం ఐదు శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుందని రైతులకు తెలియజేసినారు. అనంతరం వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు వారి శాఖ యొక్క సబ్సిడీ వివరాలును వివరించారు. వ్యవసాయ యంత్రాలు ఎగ్జిబిషన్‌లో ప్రజాప్రతినిధులు, రైతులు విక్షించడం జరిగింది. అనంతరం వ్యవసాయం అధికారి ఫయాజ్ మాట్లాడుతూ రైతులకు అవసరం అయిన అన్ని రకాల సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని, రైతులలో వ్యవసాయ చైతన్యం రావాలని ఏ పంటలకు ఏమి వాడాలో తెలుసుకొని పెట్టుబడులు తగ్గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మునిరాజు, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మండల అధ్యక్షుడు రాజగోపాల్, జనసేన నేత నరేష్, బిజెపి నియోజకవర్గ అధ్యక్షులు తులసినాథ్, సింగల్ విండో చైర్మన్ కృష్ణ మూర్తి, మాజీ ఏఎంసి చైర్మన్ సత్యేంద్ర శేఖర్, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కడ అడ్వైజర్ రామచంద్రన్, వ్యవసాయ అధికారి ఫయాజ్,ఎఇఓ ఔరంగ్, మండల తెలుగు యువత అధ్యక్షుడు సుబ్బు, రైతులు అధికారులు పాల్గొన్నారు.



## పురవీధుల్లో ఊరేగిన రాజరాజేశ్వరి దేవి

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ రాజ బంధువులుగా వీధిలో వెలసిన రాజరాజేశ్వరి ఆలయంలో శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆల యం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. రాత్రి అమ్మవారిని ప్రత్యేకంగా అలంక రించి పురవీధుల్లో ఊరేగించారు భక్తులు కర్పూర హారతి భక్తులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు మోహన్ రాజు ఆలయ కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.



## 95 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలంలో 95 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 7 గంటల నుంచి సాయంకాలం ఆరు గంటల వరకు 95% పింఛన్లు. మిగిలినవి శుక్రవారం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## సత్యన్నా బాగున్నావా : ఎంపి

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** సత్యన్నా బాగున్నావా అంటూ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డిని రాజంపేట ఎంపి మిథున్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. లిక్కర్ స్కామ్ కేసులో ఇటీవల బెయిల్‌పై విడుదలైన ఎంపి మిథున్ రెడ్డిని సూళ్లూరు పేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి, మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్యతో కలిసి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు మద్దాల సోమశేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరంలో పలు తాజా రాజకీయ విశేషాలను వారితో చర్చించారు.



## లబ్ధిదారులకు ఇంటి వద్దనే పింఛన్లు

**పలమనేరు మేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని వార్డు సచివాలయ సెక్రటరీలు ద్వారా అక్టోబర్ 1వ తేదీన లబ్ధిదారులకు పింఛన్లను ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మాసపు మొత్తం పింఛన్‌దారులు 4529కు గాను 4291 మంది లబ్ధిదారులకు 95శాతంతో పింఛన్లు పంపిణీ చేయ డం అయినదని పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



## గాంధీజీ జయంతి రోజున మాంసం విక్రయాలు చేయరాదు

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని అక్టోబర్ 2న గురువారం నగర పాలక పరిధిలో ఎలాంటి మాంసం విక్రయాలు, మాంసాకార ఆహారం విక్రయాలు చేపట్టరాదని కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గాంధీ జయంతి రోజున ఎలాంటి మాంసాహార ఉత్పత్తులు విక్రయం చేయరాదన్నారు. ఈ మేరకు నగరపాలక అధికారులు నగర పరిధిలోని మాంసం విక్రయ దుకాణదారులకు, మాంసాహార హెూటళ్లకు ముందస్తుగా నోటీసులు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గంటవూరులో పింఛన్ల పంపిణీ

**పలమనేరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వయోవృద్ధులకు వితంతువులకు, వికలాంగులకు పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 6 గంటల నుండి ఎన్టీఆర్ భరోసా పింఛను గంటవూరు5వ వార్డ్ నందు పింఛన్లు ఇవ్వడం జరిగినది. అదేవిధంగా సచివాలయసిబ్బంది ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డ్ ఇన్చార్జి శ్రీధర్ నాయుడు, 5వ వార్డ్ అధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, రాజు, రాష్ట్ర బిసి మేదర సాధికార సమితి సభ్యుడు వూటుకోట వెంకటరమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# బోనుపల్లి గ్రామంలో విద్యుత్‌శాఖ అధికారుల దౌర్జన్యం

**రోడ్డు పక్కనే కాకుండా బీసీ రైతులు పొలాలు మధ్య లైన్లు, రామానాయుడు దౌర్జన్యాలకు అడ్డు అదుపు లేదా**

**బోనుపల్లి రైతులు ఆవేదన**



**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం బోనుపల్లి గ్రామంలో కరెంట్ డిపార్ట్మెంట్ అధికారులు 11 కెవి విద్యుత్తు లైన్లు లాగుతున్నారు. ఆ గ్రామ రైతులు రోడ్డు పక్కన లైన్లో లాక్కోమని చెప్పినా వినకుండా దౌర్జన్యంగా బీసీ రైతుల పొలాల మధ్య లైన్లు లాగుతున్నారు. తెలుగుదేశం నాయకుడు రామానాయుడు అక్రమాలకు దౌర్జన్యాలకు అడ్డుఅదుపు లేకుండా పోతున్నది. బోనుపల్లి గ్రామం బీరమిట్ట పొలాలు మధ్య 11 కె.వి విద్యుత్ లైన్లు రైతులకు సంబంధం లేకుండా, రైతులను ధిక్కరించి లైన్లు లాగుతున్నారు. ఆ గ్రామ రైతులు పొలాలు మధ్య వద్దు, బార్డర్ దగ్గర లాక్కోమని చెప్పిన వినకుండా దౌర్జన్యంగా పొలాలు మధ్య లైన్లు లాగుతు న్నారు. విద్యుత్తు అధికారులు రైతులు చెప్పిందని వినకుండా దౌర్జన్యాలు దిగుతు న్నారు. ఆ గ్రామంలో రామానాయుడు అనే వ్యక్తి బీసీలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నాడు. బీరమిట్ట దగ్గర రోడ్డు ఉన్నది రోడ్డు పక్కనే లైన్లు మార్చమని రైతులు విన్నవించిన వినకుండా విద్యుత్ అధికారులు రామానాయుడు మాటలు విని బీసీ కులాల పొలాలు మధ్య అడ్డంగా లైన్లు లాగుతున్నారు. బోనుపల్లి బిసి రైతులు ఏఈ, ఏడిఈలను ఫోన్లో సంప్రదించగా విద్యుత్ డిపార్ట్మెంట్ అధికారులు బోనిపల్లి రామా నాయుడు చెప్పిన విధంగా మేము లైన్లో లాగు తాము, మీ వల్ల అయింది చేసుకోమని బెది రించారు. కొంతమంది రైతు లపై కేసులు పెట్టి ఉన్నారు. బోనుపల్లిలో తెలుగుదేశం నాయకుడు రామానాయుడు అరాచకాలు, దౌర్జన్యాలను తట్టుకోలేక బీసీ రైతులు ఆత్మహత్యలకు సిద్ధ పడుతున్నా రు. రామానాయుడు ప్రతినిత్యం ప్రతి చిన్న విషయానికి గ్రామస్తులపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బోను పల్లి గ్రామంలో ఏసమస్య కొరకు అధికారులు సంప్రదించిన రామానాయుడు కలిసి రమ్మని అధికారులు చెబుతున్నారు. బోనుపల్లి గ్రామంలో దౌర్జన్యాలు, అక్ర మాలు, రామానాయుడు బారినుండి బోను పల్లి గ్రామాన్ని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం : కాపులూరు చక్రపాణి

**కాపులూరులో అధికారులతో కలిసి వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు పంపిణీ**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పేదలకు భరోసాగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు నిలుస్తున్నాయని పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ పెన్షన్లను పంపిణీ చేస్తుందని టిడిపి నేత కాపులూరు చక్రపాణి అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని కాపులూరులో వీఆర్వో, సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4000 పెంచి పింఛన్లను అందజేస్తుందన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అప్పులు అప్పగించి వెళ్ళిపోయారని విమర్శించారు. సీఎం నారా చంద్రబాబునాయుడు తన క్రెడిబుల్టీతో రాష్టాన్ని నడుపుతున్నారని తెలిపారు.దేశంలో ఎక్కువ మొత్తంలో పెన్షన్ పంపిణీ జరుగుతున్న రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గించడం వలన ప్రతి కుటుంబానికి 15000 రూపాయలు ఆదా అవుతుందన్నారు. ట్రూ అప్ చార్జీలు రూ.923 కోట్లు ప్రభుత్వం తగ్గించిందన్నారు. పేద, రైతు, మధ్యతరగతి వారికి భారం పడకూడదని సంకల్పం తోటి సీఎం నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని చెప్పారు. దేశంలో ఎన్నికలకు పోయేవారికి ఈ సూపర్ సిక్స్ పథకాలు రోల్ మోడల్ కానుందని టిడిపి నేత కాపులూరు చక్రపాణి పేర్కొన్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సారధ్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.



# డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులపై చేస్తున్న దౌర్జన్యాలపై అక్రమాల కుట్రలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేర ఏర్పాటుచేసిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ను బుధవారం మండలంలోని పులిగుంటీశ్వర దేవస్థానం ఆవరణలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ పరిశీల కులు రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరిం చారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పై చేసిన దౌర్జన్యాలను కేంద్ర కార్యాలయాన్ని దృష్టికి తీసుకెళ్లి ఎందుకే ఈ క్యూఆర్ కోడ్ పోస్టులను ఆవిష్కరించాలని వారు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి వైయస్సార్ కుటుంబానికి ఈ క్యూఆర్ కోడ్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కావున ప్రతి కార్యకర్త నాయకులు ఐక్యమత్యంతో పార్టీ ప్రతిష్ట కోసం కార్యకర్తల స్వలాభ్యం కోసం నాయకులు ముందుండి ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన మన జగనన్నకు అహర్నిశలు తమ తోడుంటామని భరోసా కల్పించాల న్నారు. అనంతరం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ పరిశీలకులైన రాకేష్ రెడ్డిని మండల వైసీపీ నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా పార్టీ కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ మహాసముద్రం సురేష్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, మాజీ ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, మండల వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిషాసుర మర్దిని అవతారంలో రాజరాజేశ్వరి దేవి

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన గ్రామ దేవత బంగారమ్మ ఆలయ ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయం, పుష్కర్ణి వద్ద వెలసిన రాజరాజేశ్వరి ఆలయం, రాజ బంధువుల వీధిలో వెలసిన రాజరాజేశ్వరి ఆలయం, డైట్ వద్ద వెలిసిన అంకాల పరమేశ్వరి ఆలయం, బౌండ్ వీధిలో వెలసిన శ్రీ హను హనుమంతు లక్ష్మణ సీతా కోదండ రామస్వామి, ఆలయాల్లో నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయ దాతలుగాకనకా రెడ్డి పురుషోత్తం మొదలియార్ వారి కుటుంబ సభ్యులు, దామోదరం, దేవయాని నరేంద్ర వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తిరుచానూరు మార్కెటింగ్ కమిటీ డైరెక్టరుకు ఘన సన్మానం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పివిపురం పంచాయతీ గంగమాంబ పురానికి చెందిన పసుపులేటి విజయ్ కుమార్ తిరుచా నూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా పదవి బాధ్యత తెలిసే పెట్టిన సందర్భంగా బుధవారం ఆయనను మండల టిడిపి అధ్యక్షుడు తిరుమల రెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు చేకూర్ జనార్దన్ చౌదరి దుశ్యాలత ఘనంగా సన్మానించారు ఆయన మాట్లాడుతూ రైతుల గిట్టుబాటు ధర కల్పించడానికి కృషి చేస్తామన్నారు దళారీల వద్ద రైతుల మోసపోకుండా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు తనకు డైరెక్టర్గా బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే పులివర్తి నాని మండల తెలుగుదేశం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## 6న వాహనాల బహిరంగ వేలం

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను ఈ నెల 6వ తేదీన బహిరంగ వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగరాజు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఎక్సైజ్ కార్యాలయ ప్రాంగణంలో వేలం పాట నిర్వహించడం జరుగుతుంద న్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు 9 గంటలకల్లా ముందస్తు ధరావత్ చెల్లించి టోకెన్లు తీసుకోవాలనని ఆయన తెలిపారు.

## సొనాటా ఫెస్టివ్ కలెక్షన్ 2.0 ఆవిష్కరణ

**తిరుపతి, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా పండుగల సీజన్ ప్రారంభం కావడంతో సొనాటా ఫెస్టివ్ కలెక్షన్ 2.0 ను ఆవిష్కరించినట్లు సొనోటా ప్రోడక్ట్ హెడ్ నిశాంత్ మిట్టల్ తెలిపారు. బుధవారం ఆయన తిరుపతి బ్రాంచ్‌లో మాట్లాడుతూ దసరా పండుగను స్టైలిష్‌గా జరుపుకోవడం కోసమే ప్రతి వాచ్‌లో సమయం ఆనందం ప్రతిబింబించాలని మేము కోరుకుంటున్నామన్నారు. సొనాటా వాచీలు బహుమతిగా ఇవ్వటానికి అలంకరించు కోవడానికి పండుగలను ఆస్వాదించడానికి సొనాటా వాచీలు శాశ్వతమైన జ్ఞాపకాలను అందిస్తుందని పేర్కొన్నారు. ఈ దసరా పండుగకు మీకు సరిపోయే వాచిని www.sonatawatches.in వెబ్ సైట్‌లో చూసి ఎంచుకోవాలని కోరారు. సొనాటా వాచ్ లలో రిచ్ పాటర్న్ ఉన్న డైల్స్ గోల్డ్ కేసు షేప్స్ లేదా క్రొకోడైల్ చర్మంల ఉండే పార్టీలతో క్లాసిక్ రోమన్ నంబర్స్ ఉంటాయని తెలిపారు. నీలం ఆకుపచ్చ వంటి రంగుల డైల్స్ వాచ్ లకు మరింత ఆకర్షనీయంగా ఉంటాయన్నారు.


## జయ జయహే మహిషాసుర మర్ధిని

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆశ్వయుజమాసం శుద్ధ నవమిని పురస్కరించుకొని శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన కనకదుర్గ అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు అభయ ప్రధానం చేశారు. వేడంలో వెలసిన దక్షిణ కాళికాదేవి, ముత్యాలమ్మ గుడి వీధిలో వెలసిన ముత్యాలమ్మ మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చారు. ఏడు గంగమ్మ గుడిలో ఏడు గంగల అమ్మవారు లలితా దేవిగా కనిపించారు. బీపీ అగ్రహారంలో వెలసిన చిన్న గంగమ్మ, పెద్ద గంగమ్మ, పానగల్లులో వెలసిన పొన్నాలమ్మ, నల్ల గంగమ్మ, బజారు వీధిలో వెలసిన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవార్లు వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.







## ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరించాలి జడ్పీ సీఓ

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** గ్రామాలలో ప్రతి ఇంటికి హరిత రాయబారం వెళ్లి చెత్త సేకరించి తడి చెత్త పొడి చెత్త వేరుచేసి వర్మి కంపోస్ట్‌గా తయారుచేసి రైతులకు విక్రయిం చాలని జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో డోర్ టు డోర్ చెత్త సేకరణ పారిశుధ్య నిర్వహణ, గ్రామ పంచా యతీల అభివృద్ధిపై పంచాయతీ కార్యదర్శు లకు, ఇంజినీరింగ్ అసిస్టెన్స్‌కు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమావేశాన్ని సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగిం ది. ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేకత చూపాలన్నారు. తడి చెత్త పొడి చెత్త పేరు చేసి బృందావనం తరలించి బృందా వనంలో రైతులకు కావాల్సిన కావలసిన ఎరువును అందుబాటులో ఉంటుందని ప్రతి ఒక్క రైతులు సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, ఇన్చార్జ్ ఎంపీడీవో మధుసూదన్ పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్ట్ బెయిల్ మంజూరు

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం లోని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు తిరుపతి లోని ఎంపీ క్యాంపు కార్యాలయం నందు మా ఆత్మీయ యువనేత రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అన్న రాష్ట్ర సోషియల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా ట్రేడ్ యునియన్ కార్యదర్శి రఘుపతి రాజు, పూతలపట్టు నియోజకవర్గం డాక్టర్స్ విభాగం అధ్యక్షులు మిద్దింటి మణి రాజ్, బంగారుపాళ్యం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, మండల ప్రచార విభాగం అధ్యక్షుడు పాల్ రాజ్, తదితరులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశాము.



## పీకేఎం ఉడా చైర్మన్‌ను సన్మానించిన టిడిపి నాయకులు

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు కుప్పం మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ను పలమనేరు టిడిపి నాయకులు బుధవారం సన్మానించారు. పీ.కే.యం ఉడా చైర్మన్‌గా డాక్టర్ సురేష్ బాబు బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా పలమనేరు టీడీపీ కార్యల యానికి విచ్చేయగా స్థానిక నేతలు ఆయన్ను కలసి సన్మానించారు. ఆయనకు శాలువా కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈనెల 6వ తేదీ సోమవారం కుప్పంలో జరగనున్న తన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి విచ్చేయాలని పీ.కే.యం ఉడా చైర్మన్ అందరినీ ఆహ్వానిం చారు. కుప్పంతో పాటు పలమనేరు అభివృద్ధి కి తన వంతు సహాయ సహకారాలు ఉంటా యని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు సుబ్రహ్మణ్యం గౌడ్, బ్రహ్మయ్య,ఖాజా పీర్, నాగరాజు, మదన్, శ్రీధర్, బిఆర్సి కుమార్, మండల నాయ కులు నాగరాజు రెడ్డి, పెద్దబ్బ, జగదీష్ నాయుడు పాల్గొన్నారు.



# పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా...ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్ళి క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం ఉదయం తిరుపతి రూరల్ శ్రీనివాసపురం పంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసి పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో సచివాలయ సిబ్బంది ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లాలో అక్టోబర్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల ను 2,62,995 మంది ఫించన్ దారులకు సుమారు 112.84 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇంటింటికి వెళ్లి పెన్షన్ లను అందజేస్తూ పెన్షన్లు అందిస్తున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల ఒకటవ తేదీన మీ ఇంటి వద్ద కు వచ్చి పెన్షన్ల పంపిణీ చేస్తున్నారా అని లబ్ధిదారులను అడిగారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే తమ ఇంటి వద్దకు వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని ఫించన్లు తమకు ఆర్థికంగా భరోసా ఉందని కలెక్టర్ కు తెలిపారు. తిరుపతి రూరల్ శ్రీనివాసపురం గ్రామ పంచాయితీ నందు లక్ష్మమ్మ వృద్ధాప్య పెన్షన్ రూ.4000, వితంతు పెన్షన్ కింద బి. నిర్మల రూ.4000 ను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి అందచేశారు. దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పేదలకు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్నారని కలెక్టర్ లబ్ధిదారులకు వివరించారు. అనంతరం పెన్షన్ దారులతో మాట్లాడతూ వారి ఆరోగ్య సమస్యలు సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్తే సంబందిత మందులను సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే తెచ్చి పంపిణీ చేస్తారని తెలిపారు. మెడికల్ క్యాంపులు నిర్వహించినపుడు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే పేద బడుగు బలహీన ప్రజల కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తేసుకొచ్చిన సూపర్ జీఎస్టి, సూపర్ సేవింగ్స్ ద్వారా నిత్యావసర సరుకులపై ధరలు తగ్గాయని వాటిని గమనించి ప్రజలందరూ విని యోగించుకోవాలని ప్రజలకు ఈ సందర్భంగా తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ రాం మోహన్, డి ఆర్ డి ఎ పి డి శోభన్ బాబు, ఎంఆర్ఓ, ఎంపిడిఓ , శ్రీనివాసపురం సర్పంచ్ పద్మావతమ్మ సచివాలయం సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.







# పేదల భరోసాకు పింఛన్ల పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజాసంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యం లభిస్తుందని కుప్పం నియోజకవర్గ మొదలియార్ యువత అధ్యక్షులు ఇ.ఆర్.బి బాలాజీ వ్యాఖ్యానించారు.కుప్పం మండలం క్రిష్ణదాసనపల్లి పంచాయతీ మటార్లపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లు పంపిణీ చేయాలని ఆదేశాలు ఇచ్చారని, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుంది అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ ఓ మధన్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

# వృద్ధులకు అన్నదానం



**కార్వేటినగరం మేజర్ న్యూస్** కార్వేటినగరం రాస్ వృద్ధాశ్రమం నందు ప్రపంచ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని కార్వేట నగరంలో ఎస్.బి.ఐ. మేనేజర్. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నందు అన్నదానం పండ్లు స్వీటు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వృద్ధులు బాలకృష్ణరెడ్డి. సూపర్వైజర్ ప్రకాష్ వృద్ధులుపాల్గొనడం జరిగింది.

### చెరకు రైతులకు టన్నుకు 4000 రూపాయలు

# ఇవ్వాలని ఎమ్మెల్యేకి వినతి

**కార్వేటినగరం మేజర్ న్యూస్** మండలంలో ఉన్న చెరుకు రైతులకు షుగర్ ఫ్యాక్టరీలో మద్దతు ధర 4 వేలకు పెంచాలని చెరకు రైతులందరూ కలిసి ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే వి.ఎం థామస్ వారికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ తమిళనాడులో టన్ను కు 4000 రూపాయలు ఇస్తున్న ధర అదేవిధంగా ఆంధ్రలో కూడా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ పెంచి ఇచ్చాం..ఎంపీ, ఎమ్మెల్యే



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛను సొమ్ములను పెంచి ఇచ్చామని, మూడు నెలల బకాయిలతో కలిపి చెల్లించామనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు చెప్పారు. బుధవారం నగరపాలక పరిధిలోని 24వ వార్డు శంకరయ్య గుంట, 25వ వార్డు బాలాజీ నగర్ లో పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను సొమ్ములను అందించారు. పింఛన్ సొమ్మును ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి ఇవ్వడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజలకు మంచి పాలన అందిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనపై లబ్ధిదారులతో మాట్లాడారు. ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ మరియు సూపర్ సేవింగ్స్ కార్యక్రమం

**కార్వేటినగరం మేజర్ న్యూస్** కార్వేటి నగరం మండలం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు మరియు వ్యవసాయ రంగంలోని వారికి సూపర్ జిఎస్టి వలన వ్యవసాయ యంత్రాలపై జిఎస్టి 12 శాతం నుంచి ఐదు శాతంకి తగ్గించడం జరిగింది. దీని వలన రైతుల జీవన ప్రమాణాలు మెరుగయి ఆదాయం రెట్టింపు అవ్వడానికి అవకాశాలు ఉన్నాయి ఈ జీఎస్టీ లో భాగంగా ట్రాక్టర్లు మరియు విడిభాగాలు డ్రోన్లు నందు13% వరకు పొదుపు మరియు వ్యవసాయం అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు పనిముట్లపై ఇప్పుడు జిఎస్టి 5% మాత్రమే వర్తించబడుతుంది అని రైతులందరికీ తెలియపరచడమైనది ఈ కార్యక్రమం నందు సురేష్ బాబు జిఎస్టి నోడల్ ఆఫీసర్ కార్వేటి నగరం చంగల్ రాయల్ యాదవ్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ నాగేశ్వర్ రాజు వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు సేవ కేంద్రాల సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



# శ్రీకాళహస్తి పట్టణంలో పెన్షన్ల పంపిణీలో తెలుగుదేశం నేత జీ.విజయకుమార్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు బుధవారం ఉదయం 6:30 గంటలు నుండి శ్రీకాళహస్తి పట్టణం 19 వవార్డు నందు ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా నెల మొదటి తారీకునే పింఛన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా 4000, 6000,10000 ,15000, రూపాయల పింఛను ఇస్తున్న ప్రభుత్వము ఆంధ్ర ప్రదేశ్ కూటమి ప్రభుత్వంని తెలియజేశారు, ముఖ్యమంత్రి ఎన్నికల ముందు చెప్పిన హామీలు అమలు చేయడం సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఆడవారికి సముచిత స్థానం కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని సంవత్సరంనకు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని ఆడవారికి ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నారో వారి అందరికీ తల్లికి వందనం ఇస్తున్నారని తెలిపారు. రైతన్నలకు సంవత్సరానికి 20 వేల రూపాయలు చొప్పున ఇస్తున్నారని తెలిపారు. డీఎస్సీ ద్వారా వేలాది మందికి ఉద్యోగాలు ఇచ్చారని అనేక పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించారని ఎన్నో సంక్షేమ పథకాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్నాయని తెలిపారు. ప్రజలు గమనించి తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గాదిపాకల గోపీనాథ్, వార్డు ప్రెసిడెంట్ మధు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం



సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ



**నాయుడుపేట మేజర్ న్యూస్** వైసీపీ పాలనలో తీవ్ర నష్టాలు ఎదుర్కొన్న రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని కూటమి ప్రభుత్వం పేదలకు రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ అన్నారు. ప్రభుత్వం జీఎస్టి తగ్గించిన నేపథ్యంలో బుధవారం నాయుడుపేట పట్టణంలోని అమరావతి సర్కిల్ వద్ద నుంచి ఏఎంసీ గోదాము వరకు నిర్వహించిన ట్రాక్టర్ ర్యాలీలో ఎమ్మెల్యే విజయ శ్రీ అధికారులు నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఏఎంసీ గోదాము వద్ద జీఎస్టీ తగ్గింపుతో రైతులకు అందిస్తున్న వ్యవసాయ పనిముట్లను ఎమ్మెల్యే విజయ శ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం సెప్టెంబర్ 22వ తేదీ నుంచి జీఎస్టీ తగ్గింపు దారులను అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. జీఎస్టీ తగ్గింపుతో అన్ని రంగాలకు కూటమి ప్రభుత్వం ఎంతో మేలు చేసిందన్నారు. జీఎస్టీ ధరలు తగ్గింపుతో రైతులకు వ్యవసాయ పనిముట్లు కొనుగోలులో ఎంతో వెసులుబాటు కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం ప్రసాద్ రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, వ్యవసాయ అధికారి గణేష్, ఉద్యాన శాఖ అధికారిని శారద, టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంతో భక్తులకు దర్శనం



**పలమనేరు మేజర్ న్యూస్** దసరా ఉత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం 01-10-2025వ తేదీన శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అక్టోబర్ రెండో తేదీ గురువారం సాయంత్రం పలమనేరు పట్టణ పురవీధుల గుండా అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పింఛన్ల పంపిణీ



**పలమనేరు మేజర్ న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వయోవృద్ధులకు వితంతువులకు, వికలాంగులకు పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 1-10-2025 బుధవారం ఉదయం 6 గంటల నుండి ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ చేశారు.

## అశ్వ వాహనం పై విహరించిన కలిగిరి వెంకటేశ్వరుడు

**పెనుమూరు, మేజర్ న్యూస్.** మండలంలోని కలిగిరి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత కలిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారు ప్రత్యేక అలంకరణలో అశ్వ వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. సుప్రభాత సేవ నుండి కలిగిరి కొండపై శ్రీదేవి భూదేవి స్వామి సమేత కలిగిరి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక అర్చనలు అభిషేకాలను ఘనంగా చేపట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలను వైభవ్వేత్తంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల మూడో తేదీన కలిగిరి కొండపై తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో పుష్ప యోగ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున మండలంలోని స్వామి వారి భక్తులు ఈ పుష్ప యోగ కార్యక్రమం లో పాల్గొని పునీతులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కలికిరి కొండ పరిసర ప్రాంతంలోని ప్రజలు స్వామి వారి భక్తులు పాల్గొన్నారు.





## పీహెచ్సీ వైద్యుల సమస్యల పరిష్కరించాలి

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల పని చేస్తున్న డాక్టర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డాక్టర్లు ధర్నా నిర్వహించారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ హెల్త్ సెంటర్ డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్ర మహేష్, మహిళా ప్రధాన కార్యదర్శి డాక్టర్ శిరీష లు మాట్లాడుతూ ప్రభుత్వం 30 శాతం ఉన్న పీజీ సర్వీస్ కోటాను 15 శాతానికి తగ్గించడం దారుణమన్నారు. 25 సంవత్సరాలుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గానే ఉంటున్నామని తెలిపారు. అయితే తమకు ఎలాంటి పదోన్నతులు కల్పించకపోవడం తో అదే కేడర్లో పదవి విరమణ పొందుతున్నామన్నారు. ఇతర రాష్ట్రాల్లో వలే పీజీ సర్వీసులో 30 శాతం అవకాశం కల్పించాలని కోరారు. వైద్య విధాన పరిషత్ లో లాగా తమకు పదోన్నతి సౌకర్యం కల్పించాలని కోరారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తప్పదన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామని తెలిపారు. తమ సమస్యల పరిష్కరించుకుంటే రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల మూడవ తేదీ తర్వాత కార్యాచరణ ప్రకారం విజయవాడలో ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ముని కుమార్, సుభాష్, హరినాథ్ రెడ్డి, అధిక సంఖ్యలో డాక్టర్లు పాల్గొన్నారు.

## అక్టోబరు 3న డయల్ యువర్ ఈవో

**తిరుమల మేజర్ న్యూస్,** డయల్ యువర్ ఈవో కార్యక్రమం అక్టోబరు 3వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ గారికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

## విద్యుత్ షాక్ తో యూపీ యువకుడు మృతి



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని తంబిగానిపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ గెస్ట్ హౌస్ లో సీలింగ్ కు పిఓపి పని చేస్తూ విద్యుత్ షాక్ తో యూపీకి చెందిన అజ్గర్ అలీ (34) మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సబ్ స్టేషన్ లోపల ఇటీవల గెస్ట్ హౌస్ నిర్మాణం జరిగింది. గెస్ట్ హౌస్ భవనానికి పీఓపీ పనులు పూర్తిచేసుకుని సామాన్లు తీసుకెళ్లే సమయంలో ప్రమాదవశాత్తు ఆయనకు కరెంట్ షాక్ కొట్టిందని తెలిపారు. మరిన్ని పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# శ్రీవారి చక్రస్నానంకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఎస్పి ఎస్ సుబ్బరాయుడు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టమైన చక్రస్నానం నేడు జరుగుతుంది. నేటి ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు తిరుమలలోని శ్రీ వరాహస్వామివారి ఆలయం వద్ద గల స్వామి పుష్కరిణిలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారు, శ్రీ చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనం, అనంతరం చక్రస్నానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా పుష్కరిణిలో ప్రత్యేక గ్యాలరీలు, స్నానఘట్టాలు ఏర్పాటు చేశారు. భద్రతా పరంగా పోలీసులు, టీటీడీ భద్రతా సిబ్బందితో పాటు ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌పి ఎఫ్ సిబ్బంది, ఈతగాళ్లు కూడా అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తారు. చక్రస్నానం పవిత్రత రోజంతా కొనసాగుతుందని, భక్తులు సహనం, క్రమశిక్షణ పాటించి పుష్కరిణి లో స్నానం ఆచరించాలని సూచించారు. రద్దీ నియంత్రణ కోసం విడతల వారీగా భక్తులను పుష్కరిణి లోకి అనుమ తించి స్నానం చేయిస్తారు. భక్తులు సం యమనతో స్నానం చేయాలి చిన్నపిల్లలు, వృద్ధులు తప్పని సరిగా పెద్దల సమక్షంలోనే రావాలి. భక్తులు స్వామివారిని ముంచే సమయంలో మాత్రమే కాకుండా, రోజు మొత్తం పవిత్ర స్నానాలు ఆచరించవచ్చు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణ, సమన్వయం పాటించాలని విజ్ఞప్తి. స్నానం చేసే సమయంలో విలువైన ఆభరణాలు, బ్యాగులు వంటివి తీసుకు రాకూడదు. ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం నాలుగు దిక్కులా ప్రత్యేక ఇన్ ఎగ్జిట్ పాయింట్లు ఏర్పాటు చేశారు. టిటిడి ఈవో అనిల్ కుమార్ సింగల్, ఐఏఎస్ జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ సివి ఎస్ఓ మురళీకృష్ణ, ఐపీఎస్ జేఈవో వీరబ్రహ్మం తిరుమల పుష్కరిణి వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.

**ప్రత్యేక చర్యలు**

చక్రస్నానం సందర్భంగా, శ్రీవారి చక్రం పుష్కరిణిలో స్నానం చేసిన అనంతరం వేలాది మంది భక్తులు ఏకకాలంలో పవిత్ర స్నానాలు ఆచరించే నేపథ్యంలో భద్రత, రక్షణ, రద్దీ నియంత్రణ అంశాలపై క్షుణ్ణ సమీక్ష జరిగింది. కోనేరు వద్ద రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేశారు. మహిళా భక్తుల భద్రత కోసం మహిళా కానిస్టేబుళ్లు ప్రత్యేకంగా విధులు నిర్వహిస్తున్నారు తప్పిపోయే పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేకంగా డిజిటల్ జియో ట్యాగ్ సదుపాయం కల్పించారు. భక్తులను ముందుగా మాడ వీధిలో గ్యాలరీల్లో కూర్చోబెట్టి, తరువాతే పుష్కరిణిలో పుణ్యస్నానాలకు అనుమతిస్తారుపుష్కర స్నాన ఘడియలు రోజంతా ఉంటాయని, భక్తులు తొందరపడకుండా శాంతంగా పుణ్యస్నానం ఆచరించాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితులకు అంబులెన్స్, ఫైర్ సర్వీసులు, రెస్క్యూ టీంలు సిద్ధంగా ఉన్నాయి. కోనేరులో భక్తుల ప్రాణ రక్షణ కోసం ప్రత్యేక గజ ఈతగాళ్లు విధుల్లో ఉన్నారు. ఏదైనా అనుకోని పరిస్థితి తలెత్తితే వారు వెంటనే స్పందిస్తారు. పుష్కరిణి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరా పర్యవేక్షణ, పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతర పహారా కాస్తున్నారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆధ్వర్యంలో మొత్తం పోలీస్ శాఖ అత్యంత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి, చక్రస్నానం ఘట్టం భక్తులందరికీ సాఫీగా, భక్తి శ్రద్ధలతో జరగేందుకు అన్ని విధాల చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, పరిపాలన రామకృష్ణ, డిఎస్పీలు విజియో రాంకుమార్, విజయశేఖర్ తిరుమల, విజిలెన్స్ అధికారులు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.




## చిత్తూరుకు కేంద్ర విశ్వవిద్యాలయం

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** చిత్తూరులో కేంద్రీయ విద్యాలయంపై ఫలించిన ఎమ్మెల్యే జగన్ మోహన్ కృషి కారణంగా ఏపీలో 4 కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ కమిటీ ఆన్ ఎకనామిక్ అఫైర్స్ లో ఆమోదం. ట్విట్టర్లో వెల్లడించారు. చిత్తూరు మంగసముద్రం వద్ద కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు. గత ఏడాది కేంద్రీయ విశ్వవిద్యాలయం మంజూరు చేయాలని కోరుతూ కమిషనరుకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వినతి చేశారు. చిత్తూరు కేంద్ర విశ్వవిద్యాలయం మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ఎమ్మెల్యే గురజాల నివాసం వద్ద కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీలో జిల్లాలో మొదటి స్థానంలో కుప్పం



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రతినెల వృద్ధులకు వికలాంగులకు ఇచ్చే పింఛన్లు పంపిణీలో కుప్పం మున్సిపాలిటీ జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో కుప్పం మున్సిపాలిటీ మొదట స్థానంలో నిలిచించి 5375 పింఛన్లు గాను 5221 పెన్షన్లు పంపిణీ చేసి 97.13% పంపిణీ చేసినట్లు కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రతి నెల కుప్పం మున్సిపాలిటీ జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం గర్వకారణం అన్నారు.మొదటి రోజు అత్యధిక పెన్షన్లు పంపిణీ చేసి ఆదర్శంగా నిలిచామన్నారు. ఇదే క్రమాన్ని ప్రతి నెల పాటించనున్నట్టు చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలను తూచా తప్పక పాటిస్తూ మొదటి స్థానంలో నిలవడం ఆనందంగా ఉందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

## రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి



**తడ మేజర్ న్యూస్:** తడ రైల్వే స్టేషన్ సమీపంలో ప్లాట్ ఫామ్ 2 వద్దా నెల్లూరు నుండి చెన్నై వెళ్లే మెమో రైలు ను ఎక్కే ప్రయత్నంలో ప్రమాదవాస్తు జారి పడిపోవడంతో రైలుకు మధ్యలో పడిపోయి గాయాలు అవగా అతని తడ రైల్వే స్టేషన్ మాస్టర్ 108 అంబులెన్స్ వారికి ఫోన్ చేసి సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి క్షతగాత్రుని చికిత్స నిమిత్తం తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని మృతుడు ఉత్తరాది రాష్ట్రముకు చెందిన వాడుగా అతను తమిళనాడులో ఏదైనా పారిశ్రామిక వాడలో పలు చేస్తున్నట్లుగా తెలుస్తుందని సూళ్లూరుపేట జి ఆర్ పి ఓ పి ఆర్ పి హెచ్ సి కే శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# ప్రజలకు సేవ చేయడమే తెలుసు : ఎమ్మెల్యే గురజాల

### – సొంత నిధులతో రజకులకు 25 ఇస్త్రీ తోపుడు బండ్లు పంపిణీ




**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజలకు సేవ చేయాలన్నదే తన ఆశయమని.. ఎవరు ఏమి సాయం అడిగినా లేదనకుండా సాయం చేయడమే తనకు చిన్నప్పటి నుండి అలవాటైందని.. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. జూలైలో జరిగిన ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా.. 40, 41 వార్డుల్లోని రజక వృత్తిదారులు తమకు ఇస్త్రీ తోపుడు బండ్లు ఇవ్వాలని కోరగా.. తప్పకుండా ఇస్తానని ఎమ్మెల్యే మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం దసరా సందర్భంగా బుధవారం తోట పాలెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 25 మంది రజక వృత్తిదారులకు ఇస్త్రీ తోపుడు బండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్నికలు వస్తాయి.. పోతాయి.. ప్రజలకు సేవ చేయడం ఒక్కటే గుర్తుండి పోతుందన్నారు. అభివృద్ధి చేస్తే రాజకీయాల్లో గెలవరు అని అంటారు కానీ.. అభివృద్ధి లేని రాజకీయం నాకు వద్దనే భావిస్తానన్నారు. ప్రజాసేవ చేయడంలో తన కుటుంబ సభ్యులు సహకారం మరువలేనిది అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు.. మహిళల కోసం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని.. ఇచ్చిన హామీ మేరకు.. మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తున్నారని, తల్లికి వందనం నిధులు ఇచ్చారని, సిలిండర్లు ఇచ్చామని, తాజాగా జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలకు ఆర్థిక ఉపశమనం కలిగించారని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం దసరాకు ఆటో డ్రైవర్లకు రూపాయల 15,000 పంపిణీ చేస్తామన్నారు. స్థానికులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న నీవా నది సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నీవా నదికి ఇరువైపులా ప్రహరీ నిర్మించడంతో పాటు, వంతెనలు నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, విషయాన్ని ముఖ్యమంత్రి వారి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ ఫైల్ ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉందని.. అనుమతులు వచ్చిన వెంటనే పనులు చేపడతామన్నారు. లబ్ధిదారులకు తోపుడుబండ్లను పంపిణీ చేయడంతో పాటు.. ఎమ్మెల్యే స్వయంగా బట్టలకు ఇస్త్రీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, స్థానికులు ఎమ్మెల్యే కి ఘనంగా పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, నగర తెదేపా అధ్యక్షుడు నరేష్, నాయకులు పచ్చయప్ప, వరలక్ష్మి, రాణి, రమణ, గణేష్ మేస్త్రీ, వెంకటేష్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** మహిళలు తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని పులిచెర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ వాణిశ్రీ దేవి తెలిపారు. బుధవారం రొంపిచెర్ల మండలంలోని మోటుమల్లెల గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ



మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ మహిళలందరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కోరారు. ఏ ఒక్కరూ కూడా ఆరోగ్యం పై నిర్లక్ష్యం చూపరాదని సూచించారు. అందుబాటులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. గర్భవతులను, బాలింతలను కార్యక్రమానికి ఆహ్వానించి పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ శిరీష, ఎం ఎల్ హెచ్ పీలు, ఏ ఎన్ ఎం లు, అంగన్వాడీ టీచర్లు సరస్వతి, నిర్మల, హైమావతి, భవిత తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్ధ్య పనులు పక్కాగా చేపట్టండి- కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి నగరంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుధ్ధ్య పనులు పక్కాగా చేపట్టాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని బైరాగిపట్టెడ, భగత్ సింగ్ కాలని, హథీరాంజి కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుధ్ధ్య పనులను పరిశీలించారు. చెత్త సేకరణ వాహనం నిత్యం వస్తోందా, మీరు చెత్త ఎలా ఇస్తున్నారు, డ్రైనేజీ కాలువలు శుభ్రం చేస్తున్నారా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి నిత్యం ఒక సమయం ప్రకారం చెత్త వాహనం ఇంటింటి చెత్త సేకరణకు వెళ్ళేలా చూడాలని ననాటు. తడి, పొడి, ప్రమాదకర చెత్త వేర్వేరుగా ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందనే పిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్ధ్య పనులను మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్



వెంట రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి. ఈ. మహేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి మధు, ఫైర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.